
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 06, మార్చి 2025 | 16 పేజీలు





## శ్రీ మురళీకృష్ణుడు అలంకారంలో దర్శనమిచ్చిన యాదాద్రీషుడు

సాంస్కృతిక కార్యక్రమాలకు పెద్దపీట

భక్తులని మంత్రముగ్ధులని చేస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు



2లో...

# పరీక్షల వేళ మండుతున్న ఎండ





- పెరిగిన ఉష్ణోగ్రతలు
- నిప్పులు కురిపిస్తున్న సూర్యుడు
- వడగాలులు ఎండలు ఉంటాయంటున్న వాతావరణ శాఖ అధికారులు
- విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ల సూచన
- మరింత పెరగనున్న ఉష్ణోగ్రతలు

**ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)** వార్షిక పరీక్షల సీజన్ ప్రారంభమైంది. ఇక వరస పరీక్షలు జరగనున్నాయి. బుధవారం ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈనెల 21 నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పరీక్షలు జరగనున్నాయి. ప్రవేశ పరీక్షలు కూడా నిర్వహించేందుకు షెడ్యూలు ప్రకటించారు. జూన్ వరకు ప్రవేశ పరీక్షలు నిర్వహించేలా అధికారులు టైం టేబుల్ విడుదల చేశారు. ఈ క్రమంలో విద్యార్థులంతా పరీక్షలపై దృష్టి పెట్టారు. ప్రిపరేషన్ లో నిమగ్నమయ్యారు. ఎండలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఇకముందు ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. వడగాలులు కూడా వీచే అవకాశం ఉందని స్పష్టం చేశారు. పరీక్షల వేళ మండుతున్న ఎండలు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తుంది. సూర్యుడు నిప్పులు కురిపిస్తున్నారు. దీంతో విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యే సమయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు.

ఎండవేడిమికి నీరసపడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి వివరిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గత రెండు రోజులుగా ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తి కాగానే పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత ఒకటవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు వార్షిక పరీక్షలు జరుగుతాయి. ఎండలు పెరుగుతున్న క్రమంలో విద్యార్థులు ఎండవేడిమికి నీరసం చెందే అవకాశాలు కనిపిస్తున్నాయి. పరీక్షల సమయం కావడంతో విద్యార్థులు పుస్తకాలతో కుస్తీ పడుతుంటారు. చదువుపై దృష్టి పెడతారు.



2 లో..



# కొత్త తరహా సైబర్ మోసాలు

- వాట్సప్ చాటింగ్ ద్వారా ఎమ్మెల్యేకు బెదిరింపు మెసేజ్‌లు
- నకిరేకల్ ఎమ్మెల్యే వేములపై సైబర్ దాడి



**నకిరేకల్, ప్రభాతవార్త, మార్చి 5 :** సైబర్ నేరగాళ్ల దాడులు రోజు రోజుకి దాడులు శృతిమించి పోతున్నాయి సైబర్ నేరగాళ్లపై ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు అలెర్ట్ చేస్తూ ప్రమాదాలు అనేక మార్గాలలో ప్రచారం చేస్తున్నప్పటికీ ఏదో మార్గంలో సైబర్ నేరగాళ్లు తమ దాడులు మరింత ముమ్మరం చేస్తున్నారు కు సంబంధించిన వీడియో ఒకటి సాక్షాత్తు నల్గొండ జిల్లా నకిరేకల్ శాసనసభ్యులు వీరేశం కి న్యూడ్ కాల్స్ తో సైబర్ నేరగాళ్లు అటాక్ చేసిన సంఘటన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సోషల్ మీడియా అకౌంట్లో నుండి ఫోటోలను సేకరించి తద్వారా స్క్రీన్ రికార్డు పర్సనల్ నెంబర్ వాట్సాప్ కి పంపి బెదిరించారు.

2 లో..



2వ పేజీలో..

# ఆరోగ్యం పట్ల.. జాగ్రత్తలు తీసుకోవాలి

గ్లూకోమా కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి

# కొత్త పింఛన్ల జాడేది..?



16వ పేజీలో..

- అర్హులైన వారికి ఏండ్లు గడిచినా అందని పెన్షన్..
- నాలుగేళ్లుగా తెరుచుకొని ఆన్లైన్ సర్వర్..
- ఎదురుచూపుల్లోనే ముగిసిన సదరం సర్టిఫికెట్ గడువు

# పరీక్షల వేళ.. మండుతున్న ఎండ

(మొదటి పేజీ తరువాయి..)

ఈ నేపథ్యంలో ఒత్తిడికి కూడా గురవుతారు. సక్రమంగా ఆహారము తినకుండా చదువుతూ పోతే నీరసపడే పరిస్థితులు ఏర్పడతాయి. ఈ క్రమంలో విద్యార్థులు పరీక్షలు రాసే ఓపిక కూడా ఉండదు. అందుకే డాక్టర్లు పలు సూచనలు ఇస్తున్నారు. పెరుగుతున్న ఎండలకు అప్రమత్తంగా ఉండాలని పేర్కొంటున్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు. పరీక్షా కేంద్రాల్లో సక్రమమైన సౌకర్యాలు లేకపోతే విద్యార్థులు కొంతమేరకు ఇబ్బందులు పడక తప్పదు. రేకుల గదులు సక్రమమైన వెలుతురు లేకపోతే విద్యార్థులు కొంతమేరకు నీరసపడతారు. ఈ సమయంలో నీరు ఎక్కువగా తాగాలని సూచిస్తున్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు నీళ్ల బాటిల్ను వెంట తీసుకొని వెళ్లాలని మధ్యలో నీరు తాగాలని సూచిస్తున్నారు. ఎండవేడిమికి వడదెబ్బకు గురయ్యే ప్రమాదము ఉంది. 24 గంటల సమయంలో 10 క్లాసుల వరకు నీరు తాగాలని తప్పనిసరిగా టోపీ గొడుగు వాడాలని తేలికపాటి దుస్తులు ధరించాలని డాక్టర్లు సూచిస్తున్నారు. కూల్ డ్రింక్స్ సేవించవద్దని నూనె పదార్థాలు తినవద్దని ఉప్పు ఎక్కువగా ఉంటే జంక్ ఫుడ్స్ తీసుకోవద్దని సూచిస్తున్నారు. గత రెండు రోజులుగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 42 ప్రాంతాల్లో 39 నుంచి 45 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈనెల 4న సూర్యాపేట జిల్లాలో 17 చోట్ల నల్గొండ జిల్లాలో 21చోట్ల యాదాద్రి భువనగిరి జిల్లాలో నాలుగు చోట్ల 39 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు. బుధవారం కూడా ఉష్ణోగ్రతలు పెరిగాయి. మార్చి మొదటి వారంలోనే ఎండలు మండుతుంటే ఏప్రిల్ మే మాసాల్లో మరింత ఎండలు మండే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉదయం 10 అవగానే ఎండ వేడిమి పెరుగుతుంది. ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. శీతల పానీయాలకు గిరాకి పెరిగింది. విద్యుత్తు వాడకం కూడా పెరిగింది. ఏసీలు కూలర్లు వాడుతున్నారు. కూలర్లు కొనుగోలు చేస్తున్నారు. చల్లదనాన్ని కోరుకుంటున్నారు. ఇకముందు విద్యుత్తు వాడకం మరింత పెరుగుతుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. సూర్యాపేట జిల్లాలో 32 పరీక్షా కేంద్రాల్లో 16,948 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. నల్లగొండ జిల్లాలో 57 పరీక్షా కేంద్రాల్లో 28,672 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 29 కేంద్రాల్లో 12,680 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. విద్యార్థులంతా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. నిమ్మరసం కొబ్బరినీళ్లు మజ్జిగ తాగాలి అని సూచిస్తున్నారు. ఆకు కూరలు కూరగాయలు తో కూడిన ఆహారాన్ని తీసుకోవాలంటున్నారు. నీటి శాతం ఎక్కువగా ఉన్న కూరలు తీసుకుంటే శరీరము డిహైడ్రేట్ కాకుండా చూసుకోవచ్చని డాక్టర్లు సూచిస్తున్నారు. అందుకు తగ్గట్లు నిద్రపోవాలని పేర్కొంటున్నారు. అల్పాహారాన్ని తీసుకోవాలని తరచుగా నీరు తాగకపోతే శరీర ఉష్ణోగ్రతల సమతుల్యత దెబ్బతింటుందని పేర్కొంటున్నారు. తేలికపాటి పదార్థాలను తినాలని డాక్టర్లు విద్యార్థులకు సూచిస్తున్నారు. పరీక్షా కేంద్రాల్లో వైద్య సిబ్బంది కూడా అందుబాటులో వచ్చారు. పరీక్ష సమయంలో విద్యార్థులు నీరసానికి గురైతే వెంటనే వైద్య సేవలు అందించేలా అధికారులు ఏర్పాటు చేశారు. పెరుగుతున్న ఎండల దృశ్య పరీక్షల సమయం నేపథ్యంలో అత్యంత జాగ్రత్తలు పాటించాలని డాక్టర్లు విద్యార్థులకు సూచిస్తున్నారు.

# శ్రీ మురళీకృష్ణుడు అలంకారంలో దర్శనమిచ్చిన యాదాద్రీషుడు..

**యాదగిరిగుట్ట మార్చి 5 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల తేది.0103 2025 శనివారము నుండి తేది.11032025 మంగళవారము వరకు అత్యంత వైభవముగా నిర్వహించబడుతున్నాయిప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు బుధవారం ఉదయం శ్రీ స్వామి వారి ఆలయ ములో నిత్యారాధనల అనంతరము ఉదయం గం.900లకు స్వామి వారు శ్రీ మురళీకృష్ణుడు అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చాడు ఆలయ అర్చకులు స్వామివారి ని శ్రీ మురళీకృష్ణ అలంకారంలో అత్యంత సుందరంగా అలంకరి ంచి ఆలయ ప్రధానార్చకులు ఉప ప్రధానా ర్చకులు, యజ్ఞాచార్యులు, వేద పండితులు, అర్చక బృందము, పారాయణీకులు మేళ తాళాలు మంగళ వాయిద్యాలు వేద పారాయణ నడుమ వేద పారాయణికులు స్వామి వారి పారాయణాల పటిస్తుండగా స్వామివారి సేవను ఆలయ మాడవీధులలో ఊరేగింపు సేవ నిర్వహించి ఆలయ తూర్పు రాజగోపురం ముందు స్వామి వారిని వేంచేపు చేసి ఆలయ ప్రధాన అర్చకులు నల్లందిగల్ లక్ష్మీనరసింహ ఆచార్యులు ఉప ప్రధానార్చకులు అర్చకులు స్వామివారి వైభవాన్ని శ్రీ మురళీకృష్ణుడు అలంకార విశేషాలు భక్తులకు వివరించారు భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామివారిని సేవిస్తూ తరించారు. శ్రీ మురళీకృష్ణుడు అలంకార శేవ ప్రత్యేకత : భగవానుడు శ్రీకృష్ణ అవతారములో, మురళీకృష్ణునిగా తన దివ్యమైన వేణుగానముతో సమస్త ప్రాణికోటికి, చైతన్యాన్ని, జ్ఞానాన్ని, ముక్తిని అందించిన విలక్షణమైన తత్త్వముగా భాగవతంలో సూచించబడుచున్నది. మురళీకృష్ణుడు బృందావనములోని ఆబాలగోపాలమును, సమస్త ప్రకృతి మండలమును తన వేణుగానముతో పరవశి ంపచేసాడని, వేణువు నుండి వెలువడే నాదమే ప్రణవ నాదమని, ఆ నాద శ్రవణం పరమాత్మ అనుగ్రహమునకు ప్రథమ సోపానమని వల్లభా చార్యుల వారు స్తుతించారు. శ్రీ స్వామివారు మురళీకృష్ణ అలంకారములో తన రమణీ యమైన, సౌందర్యాతిశయమును దర్శింపచేస్తూ సమస్త ప్రాణికోటిని తనవైపు ఆకర్షించుకొనుచు భక్తులను అనుగ్రహించిన స్వామివారు.. పొన్నవాహన శేవ లో భక్తులకు దర్శనం ఇచ్చిన స్వామివారు సాయంకాల కార్యక్రమములు : సాయంకాలము గం. 700లకు శ్రీ స్వామి వారి ని పొన్న వాహన శేవ లో అలంకరించి తిరు వీధులలో ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధా నార్చకులు, యజ్ఞాచార్యులు, వేదపం డితులు, అర్చక బృందం, పారాయణీకులు అత్యంత వైభవముగా ఊరేగింపు సేవ నిర్వహించారు. పొన్నవాహన శేవ ప్రత్యేకత :బ్రహ్మోత్స వముల లో శ్రీ పాంచరాత్రా ఆగమన సాంప్రదాయములో పొన్న(కల్పవృక్ష) వాహన సేవకు ఎంతో ప్రత్యేకత ఉన్నది. తనను ఆశ్రయించిన భక్తుల పాలిటి కల్పతరువు గా భగవానుడు. శ్రీ స్వామి వారు ఇహపర ఆనందదాయకుడై భక్తులను సంరక్షిస్తూ పొన్న వాహనారూఢుడై భక్తులకు దర్శనమిచ్చారు. ధార్మిక, సాహిత్య, సంగీత మహాసభలు :ఆలయ ఈవో భాస్కర రావు ఈ సంవత్సరం నిర్వహించబడుతున్న బ్రహ్మోత్స వములలో సాంస్కృతిక కార్యక్రమాలకు పెద్దపీట వేశారు బ్రహ్మోత్సవాల మొదటి రోజు నుండి అనేక సాంస్కృతిక కార్యక్రమాలకు అవకాశం కల్పిస్తూ ప్రత్యేకమైన వేదిక ఏర్పాటు చేస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా కనీస వసతులు ఏర్పాటు చేశారు ఈ సంవత్సరం ప్రత్యేకమైన సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తులలో భక్తి భావం పెంపొందే విధంగా భాగంగా ప్రత్యేక చొరవ తీసుకున్నారు ఈ సందర్భంగా భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.శ్రీ విశ్వాంజనేయ భక్త సమాజం, కార్వాన్ వారిచే భజన నిర్వహించారు. శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి మహిళా భజన మండలి, యాదగిరిగుట్ట, వారిచే భజన నిర్వహించారు. శివరామక్రిష్ణ భజన మండలి, వేల్పుపల్లి వారిచే భజన నిర్వహించారు. ఆలయ ఆస్థానం విద్వాంసులు చే మంగళ వాద్యం నిర్వహించారు ఆస్థానం వారిచే వైదిక ప్రార్థన నిర్వహించారు. మసన చెన్నప్ప , హైద్రాబాద్ వారిచే ఉపనిషత్ వైభవము గూర్చి ఉపన్యాసం నిర్వహించారు. శ్రీ చేబ్రోలు నారాయణదాసు , హాలియా వారిచే సుభద్రా పరిణయము అనే హరికథా కథా గానము నిర్వహించారు. స్వరరాగ ఆర్ట్స్ అకాడమి వారిచే భక్తి సంగీతం నిర్వహించారు. శ్రీ మెరుగు రాఘవేంద్రగారు వారిచే తబలవాద్యం నిర్వహించారు. సాయంకాల సాంస్కృతిక కార్యక్రమములలో భాగంగా గం.600ల నుండి రాత్రి గం.900ల వరకు ప్రముఖ జానపద సినీ నేపథ్య గాయని తేలు విజయ , వారిచే భక్తి సంగీత కార్యక్రమము నిర్వహించారు. ఈ సేవలో ఆలయ ప్రధాన అర్చకులు ఉప ప్రధాన అర్చకులు వేద పారాయణికుల పారాయణాలు వేదపఠనాల నడుమ స్వామి వారి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ ఆనువంశిక ధర్మకర్త బి.నరసింహ మూర్తి , ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ. భాస్కర రావు , డిప్యూటీ ఈవో దోర్బల భాస్కర్ శర్మ, ఏఈవోలు గజవెల్లి రఘు, రమేష్ బాబు.ఆలయ అధికారులు ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారిని దర్శించుకుని సేవించుకున్నారు.

# కొత్త తరహాలో సైబర్ మోసాలు

(మొదటి పేజీ తరువాయి..)

సైబర్ మోసగాళ్లు వీడియో కాల్ చేస్తున్నారని వెంటనే పసిగట్టిన వేముల వీరేశం అప్పటికప్పుడు అలర్ట్ అయ్యారు వాట్సప్ చాటింగ్ ద్వారా ఎమ్మెల్యేకి బెదిరింపు మెసేజ్ లు పంపిన సైబర్ నేరగాళ్ల వీడియోలు ఫోటోలు సోషల్ మీడియాలో అప్లోడ్ చేయాలా లేదంటే డబ్బులు పంపిస్తావా అంటూ బ్లాక్ మెయిలింగ్ చేయడంతో అప్రమత్తమైన ఎమ్మెల్యే వెంటనే పోలీసు లను ఆశ్రయించారు పోలీసులు సలహాతో ఎమ్మెల్యే వేముల వీరేశం సైబర్ నేరగాళ్ల నెంబర్ బ్లాక్ చేశాడు ఈ సందర్భంగా సైబర్ కాల్ పై స్పందించిన ఎమ్మెల్యే వేము లసైబర్ నెరజాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరిన ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అవగాహన కల్పించడం కోసం సెల్ఫోన్ రింగ్టోన్ ని సైబర్ నేరాలపై అవగాహన కోసం పెట్టాం సైబర్ నేరగాళ్ల వలలో ప్రజలు పడకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి ప్రజలంతా సెల్ ఫోన్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

వీఐపీలను టార్గెట్ చేసిన సైబర్ నేరగాలి సైబర్ నేరుగాల వలలో పడి కొందరు ఆర్థికంగా నష్టపోతున్నారు సైబర్ నేరగల విషయంలో ఆన్లైన్ గేమ్ విషయం ప్రజలు అప్రమంతగా ఉండాలి.

# ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త, మార్చి 5**

ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలో కోటి 56 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి వెంకటరెడ్డి రాబోయే రెండు మాసాలలో నల్గొండ జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున మోడల్ పిహెచ్ సిలు గా తీర్చి దిద్దుతున్నట్లు చెప్పిన మంత్రిబుధవారం అయన నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలో కోటి 56 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలోనే ప్రభుత్వ వైద్యశాలలో మొదటిసారిగా ఏర్పాటుచేసిన గ్లాకోమా కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యం చేస్తే ఇబ్బందులు ఏర్పడతాయని అన్నారు. గ్లాకోమా వల్ల వచ్చే కంటి వ్యాధుల నిర్ధారణకు సంబంధించి జిల్లాలోనే మొట్టమొదటిసారిగా కనగల్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో గ్లాకోమా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ,దీని ద్వారా 40 సంవత్సరాలు పైబడిన వారందరూ వారి కంటిచూపుకు సంబంధించిన గ్లాకోమా పరిస్థితులను తెలుసుకోవడమే కాకుండా, గ్లాకోమా ఉన్నట్టు గుర్తించినట్లయితే కంటి చూపు పోయే ప్రమాదం నుండి రక్షించుకోవచ్చని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్య ఇస్తున్నదని, ఇందులో భాగంగానే నల్గొండ జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో అన్ని సౌకర్యాలతో ఒక ప్రాథమిక వైద్య కేంద్రాన్ని మోడల్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు .ఇందులో సాధారణ ప్రసవాలతో పాటు, చిన్న చిన్న ఆపరేషన్లు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే జిల్లాలో వేసవిలో మెగా మెడికల్ క్యాంపులు నిర్వహించే ఆలోచనలో ఉన్నట్టు మంత్రి తెలిపారు. ఇంటర్, పదవ తరగతి పరీక్షలు ముగిసిన తర్వాత అన్ని పాఠశాలు, హాస్టళ్లలో మరమ్మతులు చేపడతామని తెలిపారు. కనగల్ నుండి నాగార్జునసాగర్ సాగర్ హైవే కలిపే విధంగా 15 కోట్లతో రోడ్డుకు టెండర్లు పిలవడం జరిగిందని వెల్లడించారు. అలాగే కనగల్ మండలానికి 60 కోట్లతో రోడ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.కనగల్ , తిప్పర్తి మండలాలకు జూనియర్ కళాశాలలు మంజూరయ్యాయని, వచ్చే విద్యా సంవత్సరం నుండి అద్దె భవనాలలోనైనా వీటిని నిర్వహించదానికి చర్యలు తీసుకోవాలని, వీటికి పక్కా భవనాలు సైతం నిర్మిస్తామన్నారు. నల్గొండ నియోజకవర్గంలో బ్రాహ్మణ వెల్లేముల ద్వారా అన్ని చెరువులకు నీరు ఇవ్వడం జరిగిందని, ఎస్ఎల్ బీసీ సంఘటన దురదృష్టకరమని, అయితే త్వరలోనే ఎస్ఎల్ బి సి టన్నెల్ పనులు చేపట్టి పూర్తి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ కనగల్ పి హెచ్ సి లో గ్లాకోమా కేంద్రంతోపాటు, అధునాత న ఆటో క్లేవ్స్ ,డిజిటల్ వేవ్ మిషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిని ఏర్పాటు చేసేందుకు సహకరించిన ఆర్ అండ్ బి శాఖ మంత్రికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. గ్లాకోమా మిషన్ ద్వారా కంటికి సంబంధించిన సమస్యలను గుర్తించవచ్చని, గ్లాకోమాకు మందు లేదని, ఎంత త్వరగా గుర్తిస్తే అంత త్వరగా సమస్యను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని మోడల్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్టు ఆమె వెల్లడించారు . పేదవారు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కనిగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించి మరియు కేజీబీవీ పాఠ శాలలో పదవ తరగతి విద్యార్థులు 10కి 10 జిపిఏ సాధించే విధంగా ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులు ఉత్తమ ఫలితాలు సాధనకు ఉపాధ్యాయులు పనిచేయాలని పేద పిల్లల్ని సొంత పిల్లలుగా భావించి మంచి చదువు అందించాలని అన్నారు ప్రభుత్వ పాఠశాల ల ప్రాధాన్యత పెంచేలా బోధన ఉండాలని ఇందుకు ప్రతి ఉపాధ్యాయుడు చిత్తశుద్ధితో పనిచేసే ప్రభుత్వ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు పాఠశాలలో మూడు నెలలు ఉత్తమ ఫలితాలు చూపిస్తే పాఠశాలకు అవసరమైన అన్ని సౌకర్యాలను కలగజేస్తామన్నారు అతి ముఖ్యమైన తాగునీరు ప్రహరీ నిర్మాణానికి వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు వచ్చే విద్యా సంవత్సరం నాటికి కనగాల కేజీబీవీ పాఠశాలలో అన్ని సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తాను నియోజకవర్గంలోని అన్ని ఉన్నత పాఠశాలలకు స్పోర్ట్స్ మెటీరియల్ పంపడంతో పాటు కలర్లు వేయించడం జరుగుతుంది అంతకుముందు మంత్రి కనగల్ జడ్పీ హైస్కూల్లో ప్రతిక్ పౌండేషన్ ద్వారా ఏర్పాటుచేసిన తాగునీటి మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు మరియు తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ముఖాము ఖి మాట్లాడారు బాగా చదువుకొని మంచి మార్కులు సాధించాలని మంత్రి కోరారు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డాక్టర్ సుపర్ణ మహేంద్ర తదితరులు మాట్లాడారు. డిప్యూటీ డిఎంహెచ్వోలు వేణుగోపాల్ రెడ్డి ,డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, టి జి ఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జైపాల్ రెడ్డి, ఆర్డిఓ అశోక్ రెడ్డి ,డిఎస్పి శివశంకర్ రెడ్డి, కనగల్ పి హెచ్ సి వైద్య అధికారి రామకృష్ణ, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల వినూత్న కార్యక్రమం

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త మార్చి 5*

నందికొండ మున్సిపాలిటీలో మరో ఉద్యమానికి తెలంగాణ ఉద్యమ కారులు బుధవారం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టారు.తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర ఫోరం అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు ,రాష్ట్ర మహిళా నాయకురాలు జానకి రెడ్డి ఆధ్వర్యంలో వారు స్వచ్ఛందంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పోస్ట్ కార్డుల ద్వారా ఉత్తరాలు వ్రాశారు. ఈ సందర్భంగ ఆమెమాట్లాడుతు నాడు శాసనసభ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు 250 గజాల ఇంటి స్థలంతో పాటు, 25 వేల రూపాయలు పెన్షన్, హెల్త్ కార్డులు,ఉద్యమకారుల గుర్తింపు కార్డులు,ఉచిత బస్ పాస్ సౌకర్యాన్ని వెంటనే అమలు చేయాలనిమె




డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడంతో వారు వినూత్నంగా పోస్ట్ కార్డు ద్వారా తమ ఆవేదన ను సీఎం రేవంత్ రెడ్డి కి తెలిపారు.ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ హీరో కార్ రమేష్ జి సభావత్ చంద్రమౌళి నాయక్ ,సల్లోజు షేకరాచారి, పందిర్ల సత్యనారాయణ స్వామి ,లక్ష్మణ్ నాయక్ ,గుజ్జుల కొండలుల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

*మోత్కూర్ మార్చి 5 ప్రభాతవార్త*



మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య కాలనీ సమీపంలో బీసు లింగయ్య వయస్సు 50 సంవత్సరాలు చెట్టుకు ఉరి వేసుకుని బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు మృతునికి ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉన్నారు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని స్థానికుల సహాయంతో మృతదేహాన్ని కిందికి దించారు ప్రాథమిక విచారణలో గత కొంత కాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నాడని కొంచెం మతిస్థిమితం లేక ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఆసుపత్రికి తరలించారు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్సై డి నాగరాజు తెలిపారు

## బుద్ధవనం సందర్శించిన డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ కార్యదర్శి

*నాగార్జునసాగర్ , ప్రభాతవార్త మార్చి5.*



నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని బుధవారం నాడు నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ అండర్ సెక్రటరీ ఆర్కే మిశ్రా సందర్శించారు. గత కొన్ని రోజులుగా నల్గొండ జిల్లాలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఆపదమిత్ర శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.. ఈ శిక్షణ కార్యక్రమాలను పర్యవేక్షించడానికి ఆర్కే మిశ్రా నల్గొండ జిల్లాకు వచ్చారు. నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని సందర్శించిన ఆయన ముందుగా బుద్ధ చరిత వనములోని బుద్ధుని పాదాలకు వందనం సమర్పించారు. బుద్ధ వనములోని బుద్ధ చరిత వనం ,ధ్యానవనం ,స్థూపం వనాలను సందర్శించి మహాస్తూపంలోని ధ్యాన మందిరాన్ని వీక్షించారు. అనంతరం వీరు నాగార్జునసాగర్ డ్యాం నీ సందర్శించారు వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బుద్ధ వనం విశేషాలను , నాగార్జునసాగర్ డ్యాం వివరాలను .వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధుని జీవిత ఘట్టాలను తెలియజేసే బుధవనాన్ని ప్రతి ఒక్కరూ జీవితములో ఒక్కసారైనా సందర్శించాల్సి న ప్రదేశం అని కొనియాడారు .వీరితోపాటు డి ఆర్ డి ఏ పిడి శేఖర్ రెడ్డి, ప్రోటోకాల్ ఆర్ ఐ దండ శ్రీనివాస్ రెడ్డి , ఆపద మిత్ర ప్రోగ్రాం శిక్షకులు తదితరులు ఉన్నారు

## బాధిత కుటుంబాలను ఆర్థిక సహాయం

*చిట్యాల రూరల్, మార్చ్ 05, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన ఊడుగు శ్యాం, పాలకూరి కాశయ్యలు ఇటీవల మృతి చెందగా ఆగ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర డెయిరీ డెవలప్మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్, గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ట్రస్టు ద్వారా ఒక్కో బాధిత కుటుంబానికి రూ. 10వేలు చొప్పున పంపించిన రూ. 20వేలు ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ట్రస్టు సభ్యులు బాధిత కుటుంబాలకు బుధవారం అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనేటి యాదగిరి, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకుడు పల్లపు బుద్ధుడు, సోషల్ మీడియా ఇంచార్జ్ పట్ల జనార్దన్, ఉద్యమ నాయకులు జనపాల శ్రీను, కురుపతి లింగయ్య ట్రస్ట్ సభ్యులు ఉయ్యాల నరేష్, మర్రి రమేష్, మేడబోయిన శ్రీను, నడింపల్లి గోపాల్, అనంతుల శంకర్, రూపని ఎల్లయ్య, ఉడుగు పాండు, మందుగుల కుమార్, మర్రి యాదయ్య, వరికుప్పల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

### చైర్మన్ కట్టెబోయిన శివకుమార్ యాదవ్



**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త మర్చి 05:** మండల పరిధిలో ని బోయగూడెం గ్రామంలో ఈనెల 7వ తేదీ నమేము సైతం మీకోసం ఫౌండే షన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఫౌండర్ చైర్మన్, కట్టెబోయిన శివకుమార్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరా బాద్ మలక్ పేట యశోద హాస్పిటల్ మరియు లైయాన్స్ ఐ హాస్పిటల్, శ్రీ లక్ష్మీ డెంటల్ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. ఏడవ తేదీన ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ శిబిరం నిర్వహిస్తారని తెలిపారు. ఈ శిబిరం లో ఫ్రి టెస్టులు, ఫ్రీ కన్సల్టేషన్ డాక్టర్స్, మరియు ఉచిత మందులు ఇవ్వ నున్నట్లు ఆయన తెలిపారు. వీరితోపాటు మేము సైతం మీకోసం ఫౌండేషన్ సభ్యులు తెనాలి సైది రెడ్డి,పగిడి కోటేష్,పగిడి సాయి,అజిత్ పాల్గొన్నారు.

## పేర్ల బాలు కి ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్డీ డాక్టర్



హాలియా, ప్రభాతవార్త, మార్చి 5: ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ భాగంలో అనుముల మండలం కుపాస పల్లి గ్రామానికి చెందిన పేర్ల బాలుకి పిహెచ్డి డాక్టరేట్ ప్రక టించినట్లు కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రకటించారు. ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి ఐ సి ఎస్ ఎస్ ఆర్, ఎస్ ఆర్ సి డైరెక్టర్ ప్రొఫెసర్ బి.సుధాకర్ రెడ్డి పర్యవేక్షణలో ప్రొఫెసర్ కే.అంజిరెడ్డి సూచనలతో ఫైనాన్స్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్ తెలంగాణ స్టేట్ ఏ కేస్ స్టడీ ఆఫ్ రియంబర్స్మెంట్ ఆఫ్ ట్యూషన్ ఫీజు ఆఫ్ ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్ అనే అంశంపై చేసిన పరిశోధనకు పిహెచ్డి డాక్టరేట్ అందుకున్నారు. కుపాస్పల్లి గ్రామం నుండి డాక్టరేట్ పొందిన మొట్టమొదటి విద్యార్థి అయినందుకు బాలును కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, సన్నిహితులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు. తన పరిశోధనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## జాతీయ సదస్సులో ప్రసంగించనున్న పంబాల పర్వతాలు

*దేవరకొండ, మార్చి 05, ప్రభాతవార్త:*



నేరేడు గొమ్ము మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పంబాల పర్వతాలు కు అరుదైన గౌరవం దక్కింది. ఈనెల 12, 13, 14 తేదీలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కుప్పం ద్రవిడియన్ విశ్వవిద్యాలయంలో దక్షిణ భారతదేశంలోని జానపద, గిరిజన సంఘాల సాంప్రదాయ వ్రాత ప్రతులు, అనే అంశంపై నిర్వహించబోయే జాతీయ సదస్సు కు హైదరాబాద్ విశ్వవిద్యాలయం నుంచి ఎంపికయ్యారు. పలు రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యే ఈ సదస్సు కు తెలంగాణ నుంచి ఇద్దరికే ఆహ్వానం అందగా, అందులో తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పర్వతాలుకు ఈ అవకాశం దక్కింది. గిరిజన తాళపత్ర గ్రంథాలను సంరక్షించడం, సాంస్కృతిక, చారిత్రక మనుగడ, అవశ్యకత అనే అంశాలపై కీలకంగా ఆయన చర్చించబోతున్నట్లు బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. పర్వతాలు హైదరాబాదులో ఉన్న సెంట్రల్ యూనివర్సిటీలో పీహెచ్ డి చదువుతూ గత కొన్ని ఏళ్లుగా ఎన్నో జాతీయ సదస్సులలో పాల్గొని చరిత్ర , సంస్కృతి ప్రాముఖ్యతను కాపాడుకోవాల్సి న అవశ్యకతపై చర్చిస్తూ మంచి పేరు తెచ్చుకున్నారు. దీంతో జాతీయ సదస్సుకు పర్వతాలు ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు, పలువురు ఈ అవకాశం దక్కడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు అన్నదానం

*నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 5*



నార్కెట్ పల్లి ఎస్సై డి.క్రాంతి కుమార్ సోదరుడు దగ్గుల సంతోష్ యాదవ్ భావనల కుమారుడు దగ్గుల వియగ్ వేద్ పుట్టనరోజు సందర్భంగా గత 188 రోజులుగా నిరుపేదలకు నిస్సహాయులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని 100 మంది నిరుపేదలకు, నిస్సహాయులకు, బాట సారులకు, అన్నదానం చేశారు. సమాజంలోని ప్రతి ఒక్కరుతమ జీవితంలోని ప్రతి కార్యానికి నిరుపేదలకు,ఇతరుల కడుపు నిండేలా అన్నదాన కార్యక్రమం చేపట్టాలి అని సంస్థ నిర్వాహకులు దైద నాగరాజు కోరుకుంటున్నారు.ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కుటుంబం ఎల్లకాలం బాగుండాలి అని ఆయన ఆకాంక్షించారు.

## పద్మశాలి మహాసభను విజయవంతం చేయాలి

**నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 5** నార్కట్పల్లి మండల కేంద్రంలో పద్మశాలి 17 అఖిల భారత మహాసభ ఆహ్వాన పత్రికను స్థానిక మండల పద్మశాలి నాయకులు కరపత్రం ఆవిష్కరిస్తూ, పోచం వెంకటేశ్వర్లు మండల పద్మశాలి నాయకులు మాట్లాడుతూ మార్చు తొమ్మిదవ తారీకు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగే మహాసభని విజయవంతం చేయాలని కోరారు.పద్మశాలిలందరూ ఐక్యంగా ముందుకు సాగి రావలసిన హక్కులని ప్రభుత్వపరంగా అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గర్దాస్ వెంకటేశ్వర్లు పిల్లలమర్రి శ్రీహరి సుంకి శ్రీనివాస్, యాదమ్మ బొల్లా వెంకట్ నారాయణ కోట రాములు, రాపోలు యాదగిరి, పిరికిపళ్ళ స్వామి, చిట్యాల శ్రీను, కోట నరేష్ పాల్గొన్నారు

# ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

*కోదాడ, మార్చి 5, (ప్రభాతవార్త):*

పేదలకు ఉచితంగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని , పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావులు అన్నారు. బుధవారం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆవరణలో శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, కోదాడ పబ్లిక్ క్లబ్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటుచేసిన మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ పేదలకు ఉచితంగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. దృష్టిలోపం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 200 మందికి ఉచితంగా పరీక్షలు,స్కానింగ్ నిర్వహించి మందులు, కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఆపరేషన్లు అవసరం ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పట్టాభిరెడ్డి, కార్యదర్శి బొల్లు రాంబాబు, మాజీ అధ్యక్షులు మేకల వెంకట్రావు, వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, శేఖర్,నాగేశ్వరరావు, కారుమంచి సత్యనారాయణ, రాబిన్, హరిబాబు, విద్యాసాగర్ రావు, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే ఎస్ఆర్ఎస్పి నీరు విడుదల చేసి రైతుల పంటలు కాపాడాలి

## మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

*మునగాల మార్చి 5 (ప్రభాతవార్త)*

క్షణమే ఎస్సారెస్పీ కాల్వకు నీరు విడుదల చేసి రైతుల పంటలు కాపాడాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని నేలమర్రి గ్రామంలో ఎండిపోయిన పంటలను స్థానిక పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను నిలువునా ముంచిందన్నారు. ఒకపక్క మూడు పర్యాయాలుగా రైతుబంధు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎస్సారెస్పీ కాలువలో నీరు ఉన్న వాటిని విడుదల



చేయడంలో నిర్లక్ష్యం వహించడంతో వేసిన పంటలు ఎండిపోతున్నాయన్నారు. వేల రూపాయలు పెట్టుబడి తో చేసిన పంటలు పొట్ట దశకు వచ్చేసరికి నీరు లేక ఎండిపోతున్నాయన్నారు. ఎకరాకు 30000 ఖర్చు చేసి వేసిన పంటలకు నీరు లేక ఎండిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. సాగునీటి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి దంపతులు మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. కోదాడ నియోజకవర్గరైతుల సమస్యలు స్థానిక ఎమ్మెల్యే పద్మావతి కంటికి కనిపించకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఎస్సారెస్పీ కాలువకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి రహదారులు దిగ్బంధం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోగరు. రమేష్ మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, రైతుసమన్వయ సమితి మాజీ మండల కన్వీనర్ సుంకర అజయ్ కుమార్, మండల కార్యదర్శి ఎలక వెంకటరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాశం లక్ష్మారెడ్డి, సోమిరెడ్డి, దొంగరి శ్రీనివాస్, నాగిరెడ్డి ,ఉదుం కృష్ణ ,ఎల్ పి రామయ్య, గడ్డం లింగయ్య, సైదా, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాలను సాధించాలి



*నడిగూడెం, మార్చి 5, (ప్రభాతవార్త):*

నడిగూడెం మండలం కరివిరాల గ్రామంలో గల ఆదర్శ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులతో మండల విద్యాధికారి ఉపేందర్ రావు బుధవారం ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించాలన్నారు. విజయం కన్నా ప్రయత్నం గొప్పది అన్నారు.మీ హాల్ టికెట్ తో సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోండి. మార్గదర్శకాలను అనుసరించి ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు.సమయాన్ని తెలివిగా ఉపయోగించండి అని పలు సూచనలు చేస్తూ విద్యార్థులందరికీ ఉజ్వల భవిష్యత్తు ఉండాలన్నారు.

## సర్వేని పరిశీలించిన ఆర్డిఓ

*మునగాల మార్చి 5 (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని బరాకది గూడెం కృష్ణానగర్ గ్రామాల్లో ఆర్ నైన్ లిఫ్ట్ రహదారి సర్వేని రెవిన్యూ డివిజన్ అధికారి నా రాం శ్రీ నా రా య ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు ప్రాథమిక సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. సర్వేకు ప్రతి రైతు సహకరించాలన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను పరిశీలించారు .ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ నిర్మాణాల ను లబ్ధిదారులు తొందరగా పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ వి. ఆంజనేయులు రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామారావు సర్వేయర్ సరిత, ఖాజా, భాస్కర్ పట్టదారులు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ కార్యవర్గం ఎన్నిక



*నడిగూడెం, మార్చి 5, (ప్రభాతవార్త):*

మండలంలోని నారాయణపురం గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా నాగిరెడ్డి వెంకటరెడ్డి నీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండు మహేందర్ గౌడ్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రచారం చేయాలి అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలిపించాలన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు కష్టపడి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండు మహేందర్ గౌడ్ ఉపాధ్యక్షుడు పగిళ్ల ఉపేందర్ వల్లపు గోపాల్ అధ్యక్షతన గ్రామ కమిటీ ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్ గౌడ్ కోడిపుంజులగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు వీరారెడ్డి మాజీ సర్పంచ్ నాగేందర్ రెడ్డి మాజీ ఎంపిటిసి గురులింగం కార్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

*నడిగూడెం, మార్చి 5, (ప్రభాతవార్త):*

నడిగూడెంలో రెండు పరీక్షా కేంద్రాల్లో బుధవారం ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. తాసిల్దార్ సరిత పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగింది. గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్లను మూసి వేయించారు. ఉదయం 8 గంటలకే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. ఎనిమిది గంటల 30 నిమిషాలకు విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించలేదు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరిటెండెంట్స్ చింతలపాటి వాణి, శ్రీధర్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ను సద్వినియోగం చేసుకుంటే మంచి ఉద్యోగ అవకాశాలు



*కోదాడ, మార్చి 5, (ప్రభాతవార్త):*

విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని స్లేట్ ది స్కూల్ ఫౌండర్ వాసిరెడ్డి అమర్ నాథ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో అమృత రామానుజరావు ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఛాలెంజ్ అనే అంశంపై నిర్వహించిన సెమినార్ లో ఆయన మాట్లాడుతూ ఏ రంగంలో చూసినా ఏఐ హవా నడుస్తుందని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీతో భయం అవసరం లేదన్నారు. కాలంతోపాటు టెక్నాలజీలో అనేక మార్పులు వస్తున్నాయని రానున్న రోజుల్లో ఏఐ లక్షల ఉద్యోగాలు సృష్టిస్తుందని సాంకేతికత పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకున్న వారికి భవిష్యత్తులో ఎలాంటి దోకా ఉండదన్నారు. సాంకేతిక విద్యలో నూతన ఆవిష్కరణలకు విద్యార్థులు నాంది పలకాలని సూచించారు. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ ప్రతిభకు పదును పెట్టుకోవాలన్నారు. ఈ సెమినార్ లో ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి శేషు ప్రసాద్, కళాశాల డైరెక్టర్ నాగార్జున, ప్రిన్సిపల్ గాంధీ, కోమరగిరి రంగారావు, ట్రస్ట్ సభ్యులు కొండపల్లి శారద ప్రసాద్, కొండపల్లి శ్రీ వాత్సవ్, కొండపల్లి శ్రీకర్, న్యాయవాది అక్కిరాజు యశ్వంత్, కళాశాల అధ్యాపకులు , సిబ్బంది పాల్గొన్నారు.

## అనంతగిరి ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ గా భాధ్యతలు చేపట్టిన రమేష్

*అనంతగిరి మార్చి 05 (ప్రభాత వార్త):*

మండల కేంద్రంలోని ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ గా విప్పర్ల రమేష్ బాధ్యతలను బుధవారం చేపట్టారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందచేశారు.అనంతరం విప్పర్ల రమేష్ మాట్లాడుతూ మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాస్ సారథ్యంలో హెచ్ఎం భాధ్యతలు స్వీకరించడం సంతోషంగా ఉందన్నారు.పాఠశాల బలోపేతానికి,విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రత్యేక చొరవ చూపుతానని చెప్పారు

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

*మునగాల మార్చి 5 (ప్రభాతవార్త)*



అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని బీసీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి కోల. ఆంజనేయులు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇటీవల మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అర్హులకు అందలేదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తాడువాయి గ్రామ కార్యదర్శి రాముకు అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వినతి పత్రం అందించారు. నిరుపేద వారి సొంత ఇంటి కల నెరవేరే విధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇండ్ల నిర్మాణాల్లో నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు.

# శ్రీగిరి సంకల్ప సిద్ది శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు

*రాజాపేట, మార్చి 5 ప్రభాతవా*

రాజపేట మండలం రేణిగుంట గ్రామ రెవెన్యూ పరిధిలోని శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు రెండో రోజు బుధవారం కూడా అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్దంగా ఘనంగా కొనసాగాయి. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమై ఆరాధన సేవా కాలం నివేదన తీర్థ ప్రసాద గోష్టి శ్రీ విశ్వక్సేన ఆరాధన పుణ్యాహవాచనం సూర్యకాంత శిలా జాగ్ని ప్రజ్వలన యాగశాల ప్రవేశం శాంతి పాఠం చతుష్టానార్చన అగ్ని ప్రతిష్ట వైనతేయ ఇష్టి ద్వజారోహణము బలిహరణ నివేదన మంగళ శాసనము తీర్థ ప్రసాద గోష్టి శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ మూల మంత్రమూర్తి మంత్ర హోమాలు నిత్య పూర్ణాహుతి బేరి పూజ దేవతాపానము బలిహరణ నివేదన మంగళ శాసనము తీర్థ ప్రసాద గోష్టి కార్యక్రమాలు జరిగాయి. గురువారం శ్రీ స్వామి వారి ఎదుర్కోలు మహోత్సవం కార్యక్రమం జరగనుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు వట్టం రాఘవేందర్, కూర బద్రీనాథ్, నాగిరెడ్డి, ఎల్లారెడ్డి, శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు బంధువులు భక్తులు



అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వేలాది మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వార్షిక బ్రహ్మోత్సవ పూజా కార్యక్రమాలను వైదిక కార్యక్రమ నిర్వాహకులు మంగళగిరి నవీన్ ఆచార్యులు అర్చక బృందం నిర్వహించారు.

# ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరిక్షలకు 71 విద్యార్థినిలు హజరు

*మోటకొండూర్ మార్చ్ 5 ప్రభాతవార్త*



మోటకొండూర్ మండల కేంద్రంలో ని మహత్మ జ్యోతి బా పూలే బీసీ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థినులు 71 మంది పరీక్షలు రాయడానికి ఆలేరు పరిక్ష కేంద్రానికి వెళ్లారు.నేడు ద్వీతీయ సంవత్సరం విద్యార్థినిలు 72మంది హజరౌతున్నారని ప్రిన్సిపాల్ జ్యోతి తెలిపారు. గురుకుల పాఠశాల ఉపాధ్యాయురాల్లు విద్యార్థినులను మొదటి ర్యాంకులు సాదించాలని శుభాకాంక్షలు తెలిపారు.

# పాడి రైతులకు పెండింగ్ బిల్లులు చెలించాలి

*ఆలేరు మార్చ్ 5 ప్రభాతవార్త*



పాడీ రైతులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆలేరు కృష్ణా పాల సంఘం డైరెక్టర్ జెల్లీ నర్సింహులు అన్నారు. బుధవారం పట్టణం లో కమ్మలమ్మా జనార్దన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జనవరి నుండి ఫిబ్రవరి 28 వరకు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని అని,. రైతుకు ఇబ్బందిగా మారి అప్పులు చేసి పశువులకు దాన కొనుగోలు చేస్తున్నారని వరి కుటుంబ పోషణ కొరకై పాడి రైతులు వృత్తిని ఎన్నుకొని నష్టపోతున్నారని మదర్ డైరీ పాలు పోస్తున్న రైతులకు బకాయిలు వెంటనే చెల్లించాలని, 50 సబ్సిడీ లో దాన మరియు పశువుల కు మందులు డెలివరీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సంఘం నాయకులు సిద్దిరాములు, బాలరామ్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ భరోసా ఫోటో గ్రాఫర్లకు అండ

*ఆలేరు మార్చ్ 5 ప్రభాతవార్త*




కుటుంబ భరోసా పథకం ఫోటోగ్రాఫర్లకు అండ అని రాష్ట్ర కోశాధికారి బీమిడి మాధవరెడ్డి,మండల అధ్యక్షులు రాయపురం నర్సింహా లు అన్నారు. బుధవారం ఆలేరు పట్టణం లో 12వ వార్డుకు చెందిన కసుల బాధ హరిబాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి 165000/ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఫోటోగ్రాఫర్ల సంక్షేమం సంఘం కోసం అభివృద్ధి సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు యామల అప్పల రెడ్డి, జిల్లా అధ్యక్షులు భోగ చంద్రశేఖర్ , జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మగాని గణేష్ , ప్రధాన కార్యదర్శి చిల్లా హరి రెడ్డి , కోశాధికారి తునికి దశరథ ,జిల్లా సలహాదారులు ఆకుపత్తిని ప్రభాకర్, శనిగరం శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి ఇప్పకాయల ప్రభాకర్, ఆలేరు మండల అధ్యక్షుడు రాయపురం నరసింహులు, ప్రధాన కార్యదర్శి కోలా నరేష్ కుమార్ ,కోశాధికారి వెంగల్ దాస్ హరిబాబు కార్యవర్గ సభ్యులు సీస రాజేష్ ,రాయపురం శేఖర్ ,వట్టిపల్లి శివ, రాయపురం భాస్కర్ , వెంగల్ దాస్ శ్రీకాంత్ ,కళ్లెం తిరుమలేష్ ,వినయ్, భరత్, ఉదయ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు తగలబడ్డ టేకు చెట్లు

*ఆత్మకూరు(ఎం) మార్చి 5 ప్రభాత వార్త:*

మండలంలోని రాయిపల్లి గ్రామానికి చెందిన జెట్ట శ్రీనివాస్ తనకున్న వ్యవసాయ భూమిలో మంగళవారం రాత్రి జరిగిన ఫైర్ ప్రమాదంలో 350 టేకు మొక్కల్ని ఆరు సంవత్సరాల నుండి పెంచుకోవడం జరుగుతుంది.నిన్న జరిగిన ప్రమాదంలో దాదాపు 200 టేక్ చెట్లు కాలిపోవడం జరిగింది. దాదాపు రెండు లక్షల 50 వేల వరకు రైతుకు నష్టం వాటిల్లిందనీ తెలిపారు.రాత్రి పదిన్నర గంటలకు మోత్కూరు అగ్నిమాపక వాహనం వచ్చి మంటలే ఆర్పేయడంతో ప్రమాదం తప్పింది. మంటలు ఆర్పేయకుంటే ఇంకా పెను ప్రమాదం జరిగేదని అన్నారు.



## యాదగిరి గుట్ట వార్త



# ఎండిన పశుగ్రాసం పొలానికి ట్యాంకర్లతో నీరు

*రాజాపేట, మార్చి 5 ప్రభాతవార్త*

రాజపేట మండల కేంద్రానికి చెందిన రైతు రేగు కనకయ్య సేద్యం చేసిన పదిగుంటల పశుగ్రాసం పంట భూగర్భ జలాలు అడిగంటి పోయిన కారణంగా ఎండిపోతుండగా ఆర్థిక భారాన్ని సైతం లెక్కచేయకుండా ట్యాంకర్ల ద్వారా నీరందిస్తున్నారు. దీంతో రైతు రేగు కనకయ్య తన ఆవేదన వ్యక్తం చేశారు. కాలువల ద్వారా రాజపేట మండలానికి నీరు రాకపోవడంతో, వరి ఇతర పంటలతో పాటు పశుగ్రాసం కూడా ఎండిపోతుందని దీంతో పశువుల మేత కూడా అందించని దుస్థితిలో రాజపేట మండల రైతులు ఉన్నారని అన్నారు. కాల్వల ద్వారా సాగు జలాలు అందిస్తామని పాలకులు ఓట్లు దండుకొని రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని న్యాయం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజపేట మండల రైతులు తీవ్ర ఇబ్బందులకు నష్టాలకు గురవుతున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి ఇచ్చిన హామీ ప్రకారం కాల్వల ద్వారా సాగు జలాలు అందించాలని డిమాండ్ చేశారు.

# ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

*రాజపేట, మార్చి 5 ప్రభాతవా*



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో విద్యార్థుల ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠశాల స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి చందా రమేష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ పాల్గొన్నారు. స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా వివరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమ సత్తిరెడ్డి వివరించారు. ప్రధానోపాధ్యాయులుగా కోకట్ల మనస్వి, విద్యా శాఖ మంత్రిగా బితోజు అక్షయ, ఎమ్మెల్యేగా బల్ల ధనుష్, కలెక్టరుగా కోకట్ల అక్షయ, జిల్లా విద్యాశాఖ అధికారిగా కలకుంట్ల సహస్ర, డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ గా కటకం నైషిత మండల విద్యాశాఖ అధికారిగా వెంగళదాస్ మహేంద్ర ప్రసాద్, డాక్టర్లుగా సాయి ప్రణతి, అక్షర, సర్పంచిగా శివ సాయి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ గా శెట్టి నవ్య శ్రీ, ఉపాధ్యాయులుగా చాగంటి శరణ్య, వడ్లకొండ భవ్య శ్రీ, భోగ వేదశ్రీ, వనం స్రవంతి, బిందు శ్రీ, రచ్చ భవ్య శ్రీ, సాయి తేజ, హేమేశ్వర్, ప్రణవి, సాత్విక, హర్షిత, వేదశ్రీ, నందిని, భావన, సారిక, దీక్షిత, వైష్ణవి, నవదీర్ సింహ, పి ఈ టీ లుగా ఆదిత్య, సాకేత్, ఆఫీస్ సబార్డినేట్ గా మిరియాల అర్జున్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమ సత్తి రెడ్డి , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ కలకుంట్ల కవిత, పాఠశాల ఉపాధ్యాయులు ఎలగందుల వెంకటేష్ , జూకంటి కరుణాకర్ , చింతకింది శ్రీనివాస్ , కీర్తి సరిత,ఇండ్ల రామచందర్ , అంగన్వాడీ టీచర్లు రజిత, సుజాత , విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ కార్డుతో సంబంధం లేకుండా భూమిలేని పేదలందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్

**పెద్ద అడిశర్లపల్లి, మార్చి05 ప్రభాతవార్త:** జాబ్ కార్డు కలిగి జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో పనిచేసిన కూలీలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయలు ఇస్తానన్న ప్రభుత్వ ప్రతిపాదనను విరమించుకొని భూమిలేని ప్రతి పేద కుటుంబానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్‌ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బుధవారం తెలంగాణ వ్యవ సాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పీఏ పల్లి మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీల పని ప్రదేశంలో కూలీల స్థితిగతులను తెలుసుకొని ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల ముందు భూమిలేని ప్రతి కుటుంబానికి 12 వేల రూపాయలు ఇస్తానని చెప్పి నేడు జాబు కార్డుకు, ఉపాధి హామీ పనికి లింకు పెట్టడం కరెక్ట్ కాదని అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం జాబు కార్డు కోసం దరఖాస్తు చేసుకుంటే జాబ్ కార్డు ఇవ్వడం లేదని గ్రామీణ ఉపాధి చట్టం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వమే దానిని అమలు చేయకపోతే ఎట్లా అని ప్రశ్నించారు. ఇప్పటికే పేదలు గతంలో ప్రభుత్వం ఇచ్చిన నిరుపేదలకు పోరంబోకు భూమిచెట్లు,పుట్టలు, గుట్టలకు సంబంధించిన భూములకు రైతు భరోసా కింద డబ్బులు ఇవ్వడంలేదని మరోపక్క భూమి ఉందనే పేరుతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కూడా ఇవ్వడం లేదని మరి ఇలాంటి పేదల పరిస్థితి ఏమి కావాలో ప్రభుత్వమే



ఆలోచన చేసి పరిష్కారం చేయాలని అన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, నూతన రేషన్ కార్డులు, పెన్షన్స్ కోసం అనేకమంది దరఖాస్తు పెట్టుకొని ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రభుత్వము అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇల్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని, రేషన్ షాపుల ద్వారా కూడా 14 రకాల నిత్యవసర సరుకులను అందించాలని రోజు కూలి 600 రూపాయలు కుటుంబానికి 200 రోజులు పని కల్పించి పెండింగు బిల్లును చెల్లించాలనిడిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలుగా నూటికి 70 శాతం మంది మహిళలు పనిచేస్తున్నారని వారందరికీ ప్రమాద బీమా సౌకర్యం కూడా కల్పించాలని, వ్యవసాయ కూలీలకు వైద్యం కూడా ఉచితంగా అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘము నాయకులు కావలి కృష్ణయ్య ఆర్ సత్యనారాయణ కూలీలు అవలీల హామీన బి ధనలక్ష్మి బి కోటేష్ రాంబాబు బుచ్చయ్య పాల్గొన్నారు.




## మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన

చండూరురూరల్,5మార్చి,ప్రభాతవార్త :



చండూరు మండలంలోని పుల్లెంల గ్రామంలో త్రాగునీటి సమస్య తీర్చడానికి అభివృద్ధి ప్రధాత వడ్లగోని రవికుమార్ ముందుకు వచ్చారు.తన సొంత నిధులతో నూతన గ్రామ పంచాయతీ భవనం దగ్గర బుధవారం వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు.ఈ కార్య క్రమంలో దాత కుమారుడు హేమచందర్ ,గోపిడి శేఖర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మండడి శంకర్‌రెడ్డి,సీత యాదయ్య,వడ్లగోని చంద్రశేఖర్‌గౌడ్,గంట రాములు, ఇరిగి వెంకన్న,పాలకూరి భిక్షమయ్య, నీలకంఠం సత్తయ్య, నీలకంఠం సత్తయ్య,నరేష్,బొడ్డు వెంకన్న,పాలకూరి వెంకులు,జక్కలి రణదీప్, గడ్డం అయోధ్య,మొగుదాల నర్సింహ,కొల్లోజు మదనాచారి, నడికూడ శివ,తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

చిట్యాల రూరల్, మార్చ్ 05, ప్రభాతవార్త :



పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఏఎన్ఎంలు హేమలత, మల్లీశ్వరి, సాయివాణి అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామం లోని అంగన్వాడీ కేంద్రం 1, 2లో బుధవారం పోషణ అభియాన్ కార్య క్రమాన్ని పురస్కరించుకుని గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్తలు పి.లక్ష్మీ, బి. జంగమ్మ ఆధ్వర్యంలో గర్భిణిలకు పూలు, పండ్లు మొదలైనవి అందజేసి, గాజులు తొడిగి ఆశీర్వదించారు. గర్భిణీ, బాలింతలకు చిరుధాన్యాల ప్రాముఖ్యత, రక్తహీనత నివారించుట గురించి ఏఎన్ఎంలు అవగాహన కల్పించారు. పోషక లోపం ఉండకూడదనే ఉద్దేశంతో మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిరుధాన్యాలతో అనేక ఆరోగ్య ప్రయో జనాలు కలుగుతాయని, అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారాన్ని తీసు కోవాలని, చిరుధాన్యాలతో పోషకాలు పుష్కలంగా లభిస్తాయని, మహి ళలు, బాలింతలు, రక్తహీనత ఉన్నవారు వాటిని తీసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆశా కార్యకర్తలు చెరుకుపల్లి లక్ష్మీదేవమ్మ, ఆయాలు కవిత, గంజి కిష్టమ్మ బాలింతలు, గర్భిణులు, చిన్నారులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

డిండి, మార్చి 5, ప్రభాతవార్త

నల్లగొండ జిల్లా డిండి మండలంలో స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల లో బుధవారం పోలీస్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్సై రాజు హాజరై మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు బ్యాంకు ఖాతా నుండి నగదు ఖాళీ చేయడం మరియు ఫేస్ బుక్,ఇన్స్టాగ్రామ్ ఖాతా దుర్వినియోగం, న్యూడ్ కాల్స్ పట్ల అవగాహన కల్పించారు ఎవరైనా మోసానికి గురైనట్లైతే ధైర్యంగా 1930 నెంబర్ కి ఫోన్ చేసి పిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, శ్రీలత, బిచ్చయ్య, రమా, సుశీల, రామారావు, విజయ్, వెంకటేష్, చెన్నయ్య,సోమయ్య,రవి, కృష్ణ, జ్యోతి,రుంషా, సందీప్, రమేష్, బాలకృష్ణ ,ఉపాధ్యాయులు, కానిస్టేబుల్ వెంకటేష్, వీరాస్వామి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారుని పరామర్శించిన ప్రసన్న రాజ్

కట్టంగూర్, మార్చి 5, ప్రభాతవార్త



మండలంలోని మునుకుంట్లకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు గత ఏడు సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధ పడుతున్న కట్ట సైదులు విషయం తెలుసుకున్న రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ బుధవారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇటీవల మరణించిన కన్నెబోయిన మల్లమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు పుట్కూరి ఏడుకొండలు, పిఎసియస్ మాజీ అధ్యక్షులు నూక సైదులు యాదవ్, జిల్లా నాయకులు. గుండాల మల్లేష్ గౌడ్, మండల నాయకులు. మేకల రమేష్, చిట్యాల రాజిరెడ్డి, తండు సోమయ్య గౌడ్, నిమ్మనగోటి శివ, వటుకురి నాగయ్య,అజయ్, బన్నీ, చీలుముల పవన్, కట్ట చందు,. పారిజాత యాదమ్మ , పూలమ్మ, సంధ్య రాణి పాల్గొన్నారు.

## మీనమ్మ మృతికి మాజీ జెడ్పిటిసి సంతాపం


కట్టంగూర్, మార్చి 5, ప్రభాతవార్త



మండలంలోని పందెనపల్లి గ్రామానికి చెందిన గడ్డపాటి మీనమ్మ అనారోగ్యంతో మరణించగా బుధవారం కట్టంగూరు మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్ ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, టిఆర్ఎస్ మండల నాయకులు పెద్ది బాల నరసింహ గౌడ్, అంతటి శ్రీనివాస్, దేవరకొండ నరేష్, అంతటి నగేష్, పోగుల సాయికుమార్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ,ఆర్థిక సహాయం

చండూరు,5మార్చి,ప్రభాతవార్త :



చండూరు మున్సిపాలిటీ 10వ వార్డుకు చెందిన భూతరాజు మల్లయ్య బుధవారంఆకస్మికంగా మరణించారు.విషయం తెలుసుకున్న చండూరు మాజీ ఎంపిపి తోకల వెంకన్న మృతుని నివాసానికి చేరుకుని పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరా మర్శించి తక్షణ సహాయంగా 10వేల రూపాయలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన వెంట నాగిళ్ల వెంకటయ్య,సంగెపు కోటయ్య, బుతరాజు మల్లేష్, తదితరులు ఉన్నారు.

## ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**చింతపల్లి,5మార్చి,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఆలూకా జైహింద్ రెడ్డి జూనియర్ కళాశాలలో బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి.పరీక్షల కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ఈ నెల 5నుంచి 22వ తేదీవరకు పరీక్షలు జరుగనున్నాయి .216మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండగా,210 మంది హాజరైనట్లు చీఫ్ సూపరింటెంట్ రామస్వామి, డిపార్ట్‌మెంటల్ అధికారి వెంకటయ్య తెలిపారు.ఇక పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు బిఎన్ఎస్ 163(144సెక్షన్) అమలులో పెట్టారు.సిసి కెమెరాల నీడలో పోలీసు బందోబస్తు మధ్య పకడ్బంధీగా ఇంటర్ పరీక్షలు మొదటిరోజు ముగిసాయి.ఎక్కడా ఎలాంటి అవాంచిత సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి నిఘా పెట్టినట్లు అధికారులు తెలిపారు.



# ముస్తాబై వచ్చి... వినూత్నంగా బోధించి





**చిట్యాల రూరల్, మార్చ్ 05, ప్రభాతవార్త :** చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపు కున్నారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు ఆర్. రేవతి ఆధ్వర్యంలో విద్యార్థులు ఒక్కరోజు అధి కారులుగా, నాయ కులుగా అనుకరించి ఆకట్టుకున్నారు. తరగతులను పర్య వేక్షించి పరిశీలించారు. అదేవిధంగా పలు వురు ప్రత్యేక అలంకరణలో ఉపాధ్యాయ వృత్తి చేపట్టి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి, పాఠశాల బాధ్యతలు నిర్వర్తించారు. ఈసంద ర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యా ర్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయ బృందంబహుమతులు అందజేసి అభి నందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు జి. సత్యపాల్, పి. సుధాకర్ రెడ్డి, బి. అరుణ, ఎన్. రజిత, జి. ఉజ్వల విద్యాఎ ాలంటీర్లు ఎ. మహే శ్వరి, బి. మహేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

### నేరడ ప్రాథమిక పాఠశాలలో

చిట్యాల మండలం నేరడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు బుధవారం స్వపరిపాలన దినోత్సవం ను ఉత్సాహం గా నిర్వహించు కున్నారు. ఈ సంద ర్భంగా పలువురు విద్యార్థులు ఒక్కరోజు అధికారులుగా, నాయకులుగా వివిధ బాధ్యతలు చేపట్టి విధులు నిర్వహించారు. మరికొందరు ఉపాధ్యా యులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి తమలోని ప్రతిభను కనబర్చారు. ప్రధానోపాధ్యాయులుగా కర్నాటి నితీష్, కలెక్టర్ గా రూపని శ్రీకృష్ణకళ్యాణ్ రాజు, ఎమ్మెల్యేగా మోక్షిత్, జిల్లా విద్యాధికారిగా ఐతరాజు ప్రసన్న, మండల విద్యాధికారిగా హర్షిత, ఎంపీడీవోగా మధుర, సర్పంచిగా వర్షిత్ వారి వారి పాత్రలను అద్భుతంగా పోషించారు. పాఠశాల, తరగతుల నిర్వహణను పర్య వేక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమా వేశంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు నాగరాజు, ఉపాధ్యాయులతో కలిసి ప్రతిభ కన బర్చిన విద్యార్థులకు బహు మతులు అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యా యులు హేమలత, రంగా రామలింగయ్య, పోశం లింగస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

### వెలిమినేడు జడ్పీ ఉన్నత పాఠశాలలో..

మండలంలోని వెలిమినేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని బుధవారం ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా, నాయకులుగా విధులు నిర్వహించడంతో తమ పిల్లలను చూసిన తల్లిదండ్రులు సంబురపడ్డారు. ప్రధానోపాధ్యాయుడిగా భరద్వాజ, ఆర్జేడీగా శివకార్తీక్, డీఈవోగా వరుణ్ కుమార్, డిప్యూటీ డీఈవోగా శృతి, ఎంఈవోగా దీక్షిత తమ పాత్రలకు తగిన విధంగా ముస్తాబై వచ్చి బాధ్యతగా విధులను నిర్వర్తించి ఆకట్టుకున్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు యానాల నర్సిరెడ్డి మాట్లాడుతూ ఒక్కరోజు ఉపాధ్యాయు లుగా, అధికారులుగా విద్యార్థులు వ్యవహరించిన తీరును మెచ్చుకొన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేసి, అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యా యులు పి. సుశీల, సుభాషిణి, అరుణ, గోవర్ధన్ శ్రీనివాసులు, హరిప్రసాద్, అజిత నిర్మల, భార్గవి, అనురాధ, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, శంకర్, దయాకర్, నాజువీన్, ప్రవీణ, ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్దీపన పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 5**

నకిరేకల్ శాసనసభ్యులు ఎమ్మెల్యే వేముల వీరేశం స్థాపించిన ఉద్దీపన వివియం పాఠశాలలో నేడు బుధవారం నాడు ఉద్దీపన వివియం ఎయిడెడ్ పాఠశాల నందు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో విద్యార్థులు వివిధ హోదాలలో వారికి కేటాయించబడిన పోస్టు లను సమర్ధవంతంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ విద్యావేత్త ఉద్దీపన అడ్వైజర్ డాక్టర్ కె.ఎన్. ఆనందన్ విద్యార్థుల ఉద్దేశించి సందేశం ఇచ్చారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందించు కుంటారని మరియు బాధ్యతాయుతమైన పౌరులుగా తయారవుటకు ఇది వేదిక అవుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా స్వపరి పాలన కార్యక్రమంలో పార్టిసిపేట్ చేసిన విద్యార్థులకు బహుమతులను ఆనందన్ సార్ అందించారు. దినోత్సవం లో ఈ కార్యక్రమంలో 21 మంది విద్యార్థు లు ఉపాధ్యాయులుగా 20 మంది విద్యార్థులు మినిస్టర్, కలెక్టర్, డీఈవో ఎంఈఓ మరియు ఇతర పోస్టులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర భద్రయ్య ఉద్దీపన అకాడమీక్ కోఆర్డినేటర్ కె రామకృష్ణ ఉపాధ్యాయులు రామయ్య జీవన్ సోనీ హారతి నాగజ్యోతి నందన తదితరులు పాల్గొన్నారు

## పంట నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలి



**చిట్యాల, మార్చి 5, ప్రభాతవార్త** భూగర్భ జలాలు అడుగంటి వరి పంటలు ఎండిపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహ డిమాండ్ చేశారు. చిట్యాల మున్సిపల్ పరిధిలో ఎండిపోయిన వరి పొలాలను బుధవారం నాడు సిపిఎం, రైతు సంఘాల ఆధ్వర్యంలో వారు పరిశీలించారు. ఈ సందర్భంగా చిట్యాల, శివనేనిగూడెం గ్రామాలలో వరిపంటలతో పాటు పలువురు రైతులను కలిసి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి పొలాలు ఎండిపోయిన రైతులకు ఎకరానికి రూ, ఇరువై ఐదు వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. వ్యవసాయ అధికారులు పంటలు నమోదు చేసుకున్న విధంగా క్షేత్ర స్థాయిలో సర్వే చేసి, పంట నష్టం అంచనా వేయాలని డిమాండ్ చేశారు. ఎండిన పంటలు కాపాడటానికి రైతులు ట్యాంకర్ల ద్వారా నీటిని కొని అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, రైతు సంఘం మండల అధ్యక్షులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, లడే రాములు, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఐతరాజు యాదయ్య, పాలమాకుల అర్జున్, బొడ్డు బాబురావు, ఎల్లేష్, బద్దుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు క్రమశిక్షణ ఏర్పడుతుంది

**చిట్యాల, మార్చి 5, ప్రభాతవార్త** గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని నార్కట్ పల్లి సిఐ నాగరాజు, మండల విద్యాధికారి సైదా నాయక్, ఎస్సై ధర్మ ఘనంగా ప్రారంభించారు. పాఠశాల నేషనల్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ట్రైన్ విద్యార్థులు వచ్చిన ముఖ్య అతిథులకు గౌరవ వందనం చేసి స్వాగతం పలికారు. అనంతరం సీఐ నాగరాజు జ్యోతిప్రజ్వలన చేసి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసి క్రీడలను ప్రారంభించారు. సిఐ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల వల్ల శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, కష్టపడి చదివితే అందరికీ మొదటి ర్యాంకు వస్తుంది కానీ , క్రీడల్లో మాత్రమే గెలుపు ఓటములు ఉంటాయని, క్రీడలు సమాజంతో క్రమశిక్షణగా ఎలా ఎదగాలో విద్యార్థులకు తెలియజేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల ఎస్ఐ ధర్మ, పాఠశాల డైరెక్టర్, జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, పాఠశాల ఏఓ పోల గోవర్ధన్, వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము తదితరులు పాల్గొన్నారు.






## నకరికల్ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 6** నకిరేకల్ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, బుధవారం నాడు మున్సిపాలిటీ పరిధిలోని 08,09,05 వార్డులో రూ. 60 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, శితిదిలీ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, స్థానిక కౌన్సిలర్లు, గాజుల సుకన్య శ్రీనివాస్ అన్నల పావని శ్రీనివాస్ రెడ్డి లక్ష్మీనారాయణ గౌడ్ బిక్షం రెడ్డి వెంకన్న సైదులు గౌడ్ వెంకటరెడ్డి డాక్టర్ రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## పబ్లిక్ పరీక్షలపై మండల స్థాయి అవగాహన సదస్సు

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 6** నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల పై మండల స్థాయి అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్ని, అనంతరం ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలోని శినిగి కి వేతనం అందజేసిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చౌగొని రజిత శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ కమిషనర్ బాలయ్య మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంఈఓ నాగయ్య పిఏసిఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్ రావు జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ నాగయ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యాదగిరి యాసారపు వెంకన్న సుకన్య శ్రీనివాస్ లక్ష్మీనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## పెద్దయ్య కుటుంబాన్ని పరామర్శించిన చిరుమర్తి

**నార్కట్‌పల్లి, ప్రభాతవార్త మార్చి 5** ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని తొండ్లాయి గ్రామ మాజీ ఎంపీటీసీ చింత దేవమ్మ భర్త చింత పెద్దయ్య మృతి పట్ల సంతాపం తెలుపుతూ నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య బుధవారం వారి చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






# శాంతియుత వాతావరణంలో, రంజాన్ పండుగను జరుపుకోవాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 5** జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో నిర్వహించిన "శాంతి కమిటీ" సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం రంజాన్ పండుగను ప్రశాంతంగా జరుపుకునేందుకు అన్ని వర్గాల వారు సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా రంజాన్ సందర్భంగా పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్తు వంటి మౌలిక సదుపాయాలకు ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనుకోకుండా విద్యుత్తు సమస్యలు ఉత్పన్నమైతే పరిష్కరించేందుకుగాను ఒక క్విక్ రెస్పాన్స్ టీమ్ వాహనం ఏర్పాటు చేయాలని విద్యుత్తు శాఖ ఎస్ ఈ వెంకటేశ్వర్లును ఆదేశించారు. నల్గొండ పట్టణంతో పాటు, ముఖ్యమైన పట్టణాలలో మసీదులు, ప్రార్థన స్థలాలు, రహదారులపై పరిశుభ్రత లోపించకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. విలీన గ్రామాలలో పారిశుధ్యాన్ని జిల్లా పంచాయతీ అధికారి పర్యవేక్షించాలని చెప్పారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఎక్కడ బెల్ట్ షాపులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించగా, రంజాన్ పండుగను పురస్కరించుకుని ప్రత్యేకంగా తెల్ల కార్డుదారులకు ఇచ్చే రేషన్ విషయంలో గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాగే శాంతి భద్రతాలను జిల్లా ఎస్పీ పర్యవేక్షిస్తారని చెప్పారు. రంజాన్ రోజున పాల వినియోగం ఎక్కువగా ఉంటుందని, అందువల్ల పాలు ఎక్కువగా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు కోరగా, డైరీ డెవలప్మెంట్ కు లేఖ రాయడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేసే తిను బండారాల





షాపులు షాపుల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004251442 నంబర్ కు కాల్ చేసి తెలియజేయవచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసాన్ని దృష్టిలో ఉంచుకొని సున్నిత ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పెంచడం జరుగుతుందని, గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రాత్రి సమయంలో షాపుల నిర్వహణ సమయంలో ఎలాంటి మార్పు ఉండదని, పోలీస్ తరఫున ఇందుకు సహకారం ఇస్తామని, ప్రకాశం బజార్లో సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఫుట్ పాత్ వ్యాపారాలు నిర్వహించుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా రాత్రిపూట పోలీస్ ద్వారా నాకబంది నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ఎవరైనా కావాలని అపోహలు, అలజడులు సృష్టించడానికి ప్రయత్నిస్తే అటువంటి వారిని ముందే గుర్తించి బైండోవర్ చేస్తామని తెలిపారు. మత సామరస్యానికి సంబంధించి వచ్చే పుకార్లను ఎట్టి పరిస్థితులలో నమ్మొద్దని, ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, బందోబస్తు విషయంలో పూర్తి జాగ్రత్తలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డిఆర్ అశోక్ రెడ్డి, తదితరులు మాట్లాడారు. కాగా శాంతి కమిటీ సభ్యులు గోలిమదుసూధన్ రెడ్డి, కాజా గౌస్ మొహిద్దిన్, సలీం, రఫీక్, షౌరయ్య తదితరులు మాట్లాడుతూ తాగునీరు, విద్యుత్ కి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, శాంతిభద్రతల విషయంలో జిల్లా అంతా పెట్రోలింగ్ నిర్వహించాలని, రంజాన్ పండుగ జరిగే మార్చి 31 న ఎక్కువ మొత్తంలో సమూహాలు వెళ్లే అవకాశం ఉన్నందున పెట్రోలింగ్ పెంచాలని కోరారు .ఏవైనా సమస్యలను తెలియజేసేందుకు ఒక కంప్లైంట్ సెల్ ఏర్పాటు చేయాలని, ఎల్పిజి గ్యాస్ కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, ఫుట్ పాత్ పై వ్యాపారం చేసుకునే వారికి సమయాన్ని పెంచాలని, సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మకుండా చర్యలు తీసుకోవాలని, మసీదుల వద్ద నమాజు సమయంలో ప్రశాంతంగా ఉండేలా చూడాలని, సీసీ కెమెరాల నిఘా ఉంచాలని, రేషన్ కార్డు పై ప్రత్యేకంగా గోధుమలు, చక్కర ఇవ్వాలని, ఆయా మసీదుల వద్ద హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయాలని, ఇమామ్ లు, మొజంల బకాయిలను చెల్లించాలని విజ్ఞప్తి చేశారు . మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారి తదితరులు మాట్లాడుతూ శానిటేషన్, తాగునీరు, విద్యుత్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని, రంజాన్ సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆర్డీవోలు రమణారెడ్డి ,శ్రీదేవి, జిల్లా అధికారులు, శాంతి కమిటీ సభ్యులు హాజరయ్యారు.

# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

సైబర్ క్రైమ్ డిఎస్పి లక్ష్మీనారాయణ

సైబర్ జాకృత్క దివాస్ సందర్భంగా నల్గొండ మెడికల్ కాలేజీలో అవగాహన కార్యక్రమం

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 5** బుధవారం రోజున నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం, నల్గొండ సైబర్ క్రైమ్ డిఎస్పి లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో, నల్గొండ డి.ఎస్.పి కే శివరాం రెడ్డి సూచన మేరకు, నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి నల్గొండ వన్ టౌన్ పరిధిలోని నల్గొండ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో సైబర్ జాకృత్క దివాస్ కార్యక్రమంలో భాగంగా సైబర్ క్రైమ్ లపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డిఎస్పి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, సైబర్ నేరాలు పలు రకాలుగా ఉంటాయని వాటిపై అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్ట్, సైబర్ స్టాకింగ్, వర్క్ ఫ్రం హోం పేరుతో మనల్ని ఆకర్షితులను చేస్తూ, కొన్నిసార్లు భయభ్రాంతులకు గురి చేస్తూ మన నుండి డబ్బులను కాజేస్తారని వివరించారు. అట్టి వాటిని నమ్మకూడదని, ఒకవేళ డబ్బులు నష్టపోతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి కాల్ చేసి కంప్లైంట్ రిజిస్టర్ చేసుకోవాలని, తదుపరి సమీప పోలీస్ స్టేషన్ ని సంప్రదించమని తెలియజేశారు. నేటి సమాజంలో ఇంటర్నెట్ వినియోగం పెరిగిందని, వాటిపై విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సోషల్ మీడియా వాడకం సరైన పద్ధతిలో ఉండాలని, మనకు సంబంధించిన వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియాలో పెట్టుకోకూడదని, ఇంటర్నెట్ అనేది జ్ఞానాన్ని పెంచుకోవడానికి తప్ప, మరొక విధంగా వాడకూడదని, ముఖ్యంగా విద్యార్థినిలు వారి వ్యక్తిగత ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయకపోవడం మంచిదని, అపరిచిత వ్యక్తులను ఫేస్బుక్లో గాని, ఇన్స్టాగ్రామ్



లో గాని, మరి ఏ విధమైన సోషల్ మీడియా సైట్లలో స్నేహితులుగా యాక్సెప్ట్ చేయకూడదని, అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్ లను అటెండ్ చేయకూడదని, అదేవిధంగా విద్యార్థులు బెట్టింగ్ యాప్ లకి దూరంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు మొదట డబ్బు ఆశ చూపి, తదుపరి మన ఫోన్లో ఉన్న డేటాను తస్కరించి, తద్వారా మన బ్యాంక్ అకౌంట్ లో ఉన్న డబ్బులను కొట్టేస్తారని వివరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించడం జరిగింది. అదే విధంగా ప్రతి సోమవారం సైబర్ నేస్తం కార్యక్రమంలో భాగంగా బాధితులు తమ సమస్యల పరిష్కారం కొరకు 87126 58079 కాల్ చేసి మీ సమస్యలు తెలుసుకోగలరని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, ఫ్యాకల్టీ, సైబర్ క్రైమ్ డిఎస్పి లక్ష్మీనారాయణ , వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి , ఎస్సై సైదులు , సైబర్ క్రైమ్ సిబ్బంది రియాజ్, మోక్షిత్, ఫారుక్ మరియు మెడికల్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన కంకణాల

***చింతపల్లి,5మార్చి,ప్రభాతవార్త :***

చింతపల్లి మండల కేంద్రంలోని సాయి సుమంగళి గార్డెన్స్ లో బుధవారం వర్కాల గ్రామానికి చెందిన గండికోట చంద్రశేఖర్ రజిత కుమార్తెలు మనస్విని, కోమలి, కుమారుడు దేవన్ష్ నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి హాజరై చిరంజీవులను ఆశీర్వదించారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జెల్ల యాదగిరి, సిమర్ల శ్రీను యాదవ్, వింజమూరు కళ్యాణ్, కడారి జంగయ్య, యాదయ్య, బాబన్న, తదితరులు పాల్గొన్నారు.



# నీట్ ప్రవేశ పరీక్షకు ప్రభుత్వ సంస్థల్లోని పరీక్ష కేంద్రాల ఏర్పాటు కు గుర్తించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 5** మే 4న నిర్వహించనున్న నీట్ ప్రవేశ పరీక్షకు ప్రభుత్వ సంస్థల్లోనే పరీక్ష కేంద్రాల ఏర్పాటుకు గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారుల ఆదేశించారు. ఇందుకుగాను నల్గొండ పట్టణంలో ఆయా ప్రభుత్వ ఆ కళాశాలలు, పాఠశాలలను పరిశీలించాల్సిందిగా ఆమె ఆదేశించారు. నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాల ఏర్పాటు విషయమై బుధవారం ఆమె తన చాంబర్లో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ,సంబంధిత జిల్లా శాఖల అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సంవత్సరం ప్రభుత్వ సంస్థల్లోనే నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉందని అన్నారు. కాగా నల్గొండ జిల్లా నుండి సుమారు 2800 వరకు అభ్యర్థులు నీట్ పరీక్షలు రాసే అవకాశం ఉంది. ఇందుకు అవసరమయ్యే పరీక్ష కేంద్రాలను గుర్తించి ఆ కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాల్సిందిగా జిల్లా కలెక్టర్ చెప్పారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా ఇన్చార్జి రెవెన్యూ అధికారి వై.అశోక్ రెడ్డి, నీట్ ప్రవేశ పరీక్ష నోడల్ అధికారి, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్, డీఈఓ బిక్షపతి, డిఎస్పి రమేష్, ఇతర అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# మాదిగల డప్పు ప్రదర్శన

**కొండమల్లేపల్లి,5మార్చి,ప్రభాతవార్త :** సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా ఎస్సీ రిజర్వేషన్‌లను ఏబిసిడిలుగా వర్గీకరించాలని, మాదిగ, ఉప కులాలకు 11% ఇవ్వాలని ఎంఎస్పీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో మాదిగల డప్పుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ హాజరై మాట్లాడుతూ మానవత ఉద్యమాల పితామహుడు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో 30 సంవత్సరాలు అలుపెరగని పోరాటం చేస్తూ బడుగు, బలహీన, పీడిత వర్గాలకు అండగా నిలిచి అనేక ఫలితాలు సాధించిన చరిత్ర ఉందని అన్నారు. జస్టిస్ షమీమ్ అక్తర్ కమీషన్‌లో లోపాలు ఉన్నాయని వాటిని సవరించి ఎస్సీలకు న్యాయం చేయాలని ,11శాతం వాటా ఇవ్వాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగ ఎమ్మెల్యేలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెస్పీ దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ మారుపాక గోపాల్ మాదిగ, మాజీ సర్పంచులు గడ్డం శ్రీరాములు, పంది శ్రీనివాసు, ఆదిరాల రమేష్, దోనెల గ్రామశాఖ అధ్యక్షు రాలు అందుగుల శీను మాదిగ, పెండ్లిపాకుల గ్రామశాఖ అధ్యక్షులు వస్కల కృష్ణయ్య మాదిగ, మాజీ ఎంపిటిసి వస్కుల మహేష్ మాదిగ, కొలుముంతల పహాడ్ గ్రామశాఖ అధ్యక్షులు ఒస్కుల యాదయ్య మాదిగ, చింతకుంట్ల గ్రామశాఖ అధ్యక్షులు వస్కుల శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు పంది సాయిలుమాదిగ, పెద్ద అంజయ్య, పంది అంజయ్య, నల్ల దావీదు, ఎరిగి నగేష్, పంది అనిల్, ఎదుల శ్రీనివాస్, కృష్ణయ్య, శంకర్, అనిల్, గోపి, వెంకటేశ్వర్లు, లింగయ్య, పెద్ద వెంకులు, పంది వెంకకులు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధిహామీ కూలీలకు వసతులు కల్పించాలి

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



మద్దిరాల/మర్చి05:ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు రాస్తుండగా విద్యార్థుల పరీక్ష పత్రాలను పరిశీలించి అనంతరం ప్రధానోపాధ్యాయులు మేడిపల్లి శ్రీనివాస్ ను పాఠశాలలో ఉపాధ్యాయులు అందరూ హాజరయ్యారని అడిగి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎంఈఓ కాట్ల రవికుమార్ తో మాట్లాడుతూ పాఠశాలను ఆదర్శ పాఠశాల గా చేయడానికి సరియైన తరగతి గదులు, వసతులు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలో ఉపాధి హామీ పనులు జరుగుతుండగా ఉపాధి కూలీలతో మాట్లాడి ఉపాధి హామీ పనుల గురించి తెలుసుకొని ఉపాధి కూలీలకు మౌలిక వసతులు కల్పించాలని ఉపాధిహామీ అధికారులకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలో రైతు మిత్ర ఆగ్రోస్ల యూరియా బస్తా ఎంతకు అమ్ముతున్నారని రైతును అడిగి తెలుసుకుని రూ.300 రూపాయలకు యూరియా బస్తా అమ్ముతుండగా బిల్లు పట్టి తో సహా చూసి స్టాకును పరిశీలించి స్టాక్ లో తేడాగా ఉండడంతో రైతు మిత్ర ఆగ్రోస్ ఎరువుల మందుల షాపు సీజ్ చేయాలని మండల వ్యవసాయ అధికారి అనీషా రూహికి సూచించారు. అదేవిధంగా మండల కేంద్రంలో నిర్మిస్తున్న మోడల్ హౌస్ ను మోడల్ త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు.

అనంతరం మండల పరిధిలోని కుక్కడంలో పౌల్ట్రీ ఫామ్, పశువుల పాక నిర్మాణాలను పరిశీలించారు. ముకుందాపురంలో హార్టికల్చర్ ద్వారా 8 ఎకరాల మామిడి తోటను పరిశీలించి చూసి హార్టికల్చర్ను రైతులు ప్రోత్సహించే విధంగా రైతులను సబ్సిడీతో వస్తున్న డ్రిప్పును అందించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరైనా రైతులు పశువుల పాకలు, మామిడి తోటలు, నిమ్మ తోటలు, పామ్ ఆయిల్ తోటలు వేసుకునే వారు ఉంటే వెంటనే మంజూరు చేయాలని ఆర్టికల్చర్ ను ప్రోత్సహించాలని తోటలలో అంతర్ పంటలు కూడా వేసుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ బి నాగయ్య ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి తాసిల్దార్ అమీన్ సింగ్ ఎంఈవో కాట్ల రవి కుమార్,ఏపీవో వెంకన్న చారి, అశోక్ ,తదితరులు ఉన్నారు.

# నాటిన ప్రతి మొక్కను బతికించాలి

### జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు

భువనగిరి,, మార్చి 5 ప్రభాతవార్త



:బుధవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయితీ అధికారులు , ఉఫాది హామీ అదనపు కార్యక్రమ అధికారులు , ఇంజనీరింగ్ కన్సల్టెంట్ లు , టెక్నికల్ అసిస్టెంట్ లతో ఉఫాదిహామీ పథకము, నర్సరీ, ప్లాంటేషన్ సర్వైవల్ , స్వచ్ఛ భారత్ మిషన్ వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణము పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ హనుమంతరావు సమీక్ష నిర్వహించినారు. ఈ సందర్భంగా గ్రామములోని నర్సరీలలో మొక్కల సంరక్షణ నీడ గురించి ,షెడ్ నెట్ ఏర్పాటు త్వరత గతిన పూర్తీ చేయాలని ఆదేశించారు. రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కల సంరక్షణ, నీరు పోయుటకు తగు చర్యలు తీసుకోవాలని, గ్రామములో ఎక్కువ మంది ఉఫాది హామీ పనివారితో పనులు చేయించాలని ఆదేశించారు. స్వచ్ఛ భారత్ మిషన్ లో బాగంగా నిర్మించుకున్న వ్యక్తీ గత మరుదొడ్డి నిర్మాణము పనులను త్వరిత గతిన పూర్తీ చేసి , ఫోటో క్యాప్చర్ చేయవలసినదిగా ఆదేశించినారు. టెలికాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కేసులు, ఫిర్యాదులు పెండింగులో ఉంచొద్దు

### మహిళలకు సంబంధించి ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)





జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం జిల్లా పోలీసు అధికారులతో ఎస్పి సన్ ప్రీత్ సింగ్ అదనపు ఎస్పీ నాగేశ్వరరావు తో కలిసి జిల్లా పోలీసు అధికారుల నెలవారి సమీక్షా సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశం లో భాగంగా జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల డాక్టర్స్ పోరెన్సిక్ సైన్స్, వైద్యుల రిపోర్ట్స్ పొందడం అనే అమశాలపై అవగాహన కార్యక్ర.మం నిర్వహించారు. మెడికల్ సర్టిఫికెట్, పోస్టుమార్టం నివేదిక, ఎఫ్ ఎస్ ఎల్ రిపోర్ట్స్ పొందడం ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్యులతో సమన్వయంతో పని చేయడం, మెడికల్ సర్టిఫికెట్స్ పొందడంలో మెళకువలు, సమస్యలు మొదలగు అంశాలపై వైద్యకలశాల్ డాక్టర్ కిషోర్, క్రాంతి కిరణ్ లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ కేసులు, పిర్యాదులు పెండింగ్ లేకుండా పని చేయాలని, నాణ్యమైన దర్యాప్తు చేయాలి, మహిళా సంభందిత పిర్యాదులపై త్వరగా, కేసులపై వేగంగా స్పందించాలి అని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కోరారు. నేరాల నివారణ కోసం జిల్లా వ్యాప్తంగా కార్డన్ అండ్ సెర్చ్ లు, తనిఖీలు, పటిష్టమైన పెట్రోలింగ్, పోలీస్ బీట్స్ నిర్వహించాలని, అనుమానితుల కదలికలు, పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని తెలిపినారు. అక్రమ రవాణా జరగకుండా చూడాలని అన్నారు. కోర్టు లతో, కోర్టు అధికారులతో సమన్వయంగా పని చేయాలని సూచించారు. సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. పోలీసు వాహనాల నాణ్యతను పరిశీలించారు, వాహనాలు కడిషన్ లో ఉండాలని తెలిపారు. జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ లకు నూతన కంప్యూటర్స్, ట్యాబ్ లు ఇతర సాంకేతికత సామాగ్రిని ఎస్పి సన్ ప్రీత్ సింగ్ అందించారు. ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడం, కేసుల దర్యాప్తులో వేగంగా పని చేయడం, తనిఖీలు నిర్వహిస్తూ ఎన్ఫోర్స్మెంట్ సమర్థవంతంగా నిర్వర్తించడం లో భాగంగా రాష్ట్ర డీజీపీ కార్యాలయం నుండి అందిన సాంకేతికత సామాగ్రిని జిల్లా పోలీస్ కార్యాలయం లో బుధవారం ఎస్పి స్టేషన్ ల ఎస్సై లకు అందించారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పీలు నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి, సూర్యాపేట సబ్ డివిజన్ డి.ఎస్.పి రవి, కోదాడ డివిజన్ డి.ఎస్.పిశ్రీధర్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి మట్టయ్య, ఏ ఆర్ డి ఎస్ పి నరసింహా చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, డి సి ఆర్ బిఇన్స్పెక్టర్ హరిబాబు, జిల్లాలో ఉన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ లు రాజశేఖర్, రజిత రెడ్డి, రాము, రామకృష్ణా రెడ్డి, శ్రీను, రఘువీర్ రెడ్డి, చరమంద రాజు, లక్ష్మినారాయణ, ఎస్సైలు, డి సి ఆర్ బి సిబ్బంది, ఐటీ కోర్ ఆర్.ఎస్.ఐ రాజశేఖర్, సిబ్బంది ఉన్నారు.

# పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్

మిర్యాలగూడ, మార్చి 5 ప్రభాతవార్త



ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ఈనెల 5 నుండి ప్రారంభమయ్యాయి. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలుఉదయం 9గంటల నుండి మద్యాహ్నాం 12గంటల వరకు నిర్వహించారు. మిర్యాలగూడ పట్టణంలోని కెఎల్ఎన్ జూనియర్ కళా శాల, హనుమాన్‌పేటలోని కేఎల్ఎన్ బాలికల(సాకేత) జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, హనుమాన్‌పేట బైపాస్‌సమీపంలోని సాంఘీక గురుకుల రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాల, వాగ్దేవి జూనియర్ కళాశాల, సినాప్సి జూనియర్‌కళాశాల, శ్రీ గౌతమి జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇంటర్ బోర్డు అధికారులు ఒక్క నిమిషం అలస్యమైతేపరీక్ష కేంద్రాల్లోకి అనుమతించం అనే నిబంధన తొలగించారు. తొలిసారిగా 5 నిమిషాలు అలస్యమైనప్పటికీ పరీక్ష కేంద్రాలోకి అనుమతించే ప్రక్రియనుఇంటర్ ప్రథమ పరీక్ష నుండి అమలు చేశారు. సినాప్సి పరీక్ష కేంద్రాన్ని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణఅమిత్ తనిఖీ చేశారు. విద్యార్థులు పరీక్ష రాస్తున్న తీరును పరిశీలించారు. కేంద్రాల్లో విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను సందర్శించారు. అయన వెంట తహాశీల్దార్‌హరిబాబు, టూటౌన్ సిఐ నాగార్జున, సినాప్సి పరీక్ష కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్‌ల్ అధికారిలున్నారు.

# పురాతన దేవాలయములను వెంటనే నిర్మించాలని గ్రామ ప్రజల నిరసనలు

### వెల్లటూరుకు వచ్చిన పురావస్తు అధికారులను నిలదీసిన వెల్లటూరు ప్రజలు

మేళ్లచెరువు మార్చి 5 ప్రభాతవార్త

ఉమ్మడి మేళ్లచెరువు మండలంలోగల వెల్లటూరు గ్రామం పులిచింతల ప్రాజెక్ట్ లో ముంపుకు గురికావడం వల్ల మండల కేంద్రమైన మేళ్లచెరువు సమీపాన నూతనంగా వెల్లటూరు గ్రామాన్ని నిరి ్మంచారు. నూతనంగా ఏర్పాటు చేసిన వెల్లటూరు గ్రామానికి బుధవారం పురావస్తు దేవాదాయశాఖ అధికారులు నూతన వెల్లటూరు గ్రామా న్ని సందర్శించారు. పురాతనమైన దేవాలయాల గురించి ప్రజలను వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలంతా నిరసనలు వ్యక్తం చేశారు. అధి కారులను నిలదీశారు. వెల్లటూరు గ్రామం పులిచింతల ముంపుకు గురై నూతనంగా వెల్లటూరు గ్రామాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసి 13 సంవత్సరాలు అయిందని, 13 సంవత్సరాలు అయినప్పటికి పాత వెల్లటూరు గ్రామంలో గల పురాతనమైన దేవాలయాల విగ్రహాలను ఇక్కడకు చేర్చి పక్కన పెట్టారు తప్ప 13 సంవత్సరాల నుంచి పురాతనమైన దేవాలయాలను నూతన వెల్లటూరులో నిర్మించడం లేదని ఆందోళన, ఆవేదన వ్యక్తం చేశారు. పాత గ్రామంలో ఈశ్వర ఆలయాన్ని,చెన్నకేశవ ఆలయాన్ని వెంటనే నిరి ్మంచాలని ముక్త కంఠంతో వెల్లటూరు ప్రజలంతా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ చౌరవతో,శ్ర ద్ధతో ఇక్కడ 4 నెలల్లో పురాతనమైన దేవాలయాలను నిర్మించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని వివరించారు. దీనిపై గ్రామస్థులు మాట్లాడుతూ 13సంవత్సరాల నుంచి దేవాదాయశాఖ అధికారులు మాటలు చెపుతున్నారే తప్ప ఆలయాలు నిర్మించడం ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామానికి వచ్చిన అధికారులు తప్పనిసరిగా ఆ లయాలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.



# సోమప్ప శివరాత్రి ఆదాయం 3.64 లక్షలు

నేరేడుచర్ల మార్చి 5 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలంలోని చారిత్రాత్మ క సోమప్ప దేవాలయానికి 364776 లక్షల రూపాయల ఆదాయం సమకూరింది, బుధవారం ఆలయ ఆవరణలో హుండి లెక్కింపు చేపట్టగా ఒక సంవత్సరం హుండి ఆదాయం110 876 రూపాయలు టికెట్ల ద్వారా 63900 రూపాయలుకొబ్బరికాయల ద్వారా ఒక 150000రూపాయలు లడ్డు పులిహోర ద్వారా 85 వేల రూపాయల ఆదాయం సమకూర్చింది నేటి హుండీ లెక్కింపులో దేవాదాయ శాఖ మిర్యాలగూడ డివిజన్ ఇన్స్ పెక్టర్ ఏడుకొండలు, ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ ధర్మకర్తలు లోడంగి లక్ష్మయ్య పెండెం సైదులు సోమయ్య బాలామణి ఆలయ పూజారి ఇటువంటి శ్రీనివాస్ శాస్త్రి, నాగు నాయక్ కృష్ణారావు బిక్షం వెంకయ్య సైదులు నరసయ్య వెంకటేశ్వర్లు శీను వెంకన్న లక్ష్మయ్య అజిత్ అజయ్ చందు కిట్టయ్య సురేష్ రవి లింగయ్య గోపాలకృష్ణ మల్లికార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు

# ఎల్అర్ఎస్ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

**-మిర్యాలగూడ కమిషనర్ యూసుఫ్అలీ**

*మిర్యాలగూడ, మార్చి 5 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలో ఎల్అర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు కాక ఎలాంటి అభ్యంతరాలు లేని ప్లాట్లను ఎల్అర్ఎస్ చేయించుకుంటే 25శాతం రాయితీ ఉంటుందని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్యూసుఫ్అలీతెలిపారు. బుధవారం స్థానికంగా అయన విలేర్లతోమాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో 14000 ఎల్అర్ఎస్ దరఖాస్తులను పరిశీలించిన అనంతరం వాటిలో నిషేదిత ప్రాంతం, గ్రీన్జోన్లో లేని 1861 దరఖాస్తులు ఎల్అర్ఎస్కు అర్హత ఉన్నాయన్నారు.వాటితో పాటు నిషేదిత ప్రాంతంలో, గ్రీన్ జోన్లో లేకుండా ఉన్న వాటికి రాయితీని వర్తింప చేస్తూ అమోదింప చేస్తామన్నారు.ఎల్అర్ఎస్కు సమర్పించిన దరఖాస్తులకు సంబంధించి అన్ని ధ్రువపత్రాలు సక్రమంగా ఉంటే వెంటనే క్లీయర్ చేస్తామన్నారు.రాయితీ వినియోగంపై అవగాహన కల్పించేందుకు పట్టణ ప్రధాన కూడళ్ల వద్ద




ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు, ఇతర ప్రచారసాధనాల ద్వారా విస్తృత ప్రచారం కల్పిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఇంటి, అస్థిపన్నుల సమస్యల పరిష్కారం కొరకు ప్రతి మంగళ,గురు, అదివారాల్లో ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1:30 వరకు రెవిన్యూ మేళా నిర్వహిస్తున్నందున ఈ అవకాశాన్నివినియోగించుకోవాలన్నారు.

## పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

*నడిగూడెం, మార్చి 5, ప్రభాతవార్త:*



అంగన్వాడి భవన నిర్మాణ పనులలో నాణ్యత పాటించడంలో రాజీ పడద్దని పంచాయతీరాజ్ డిఈ ఆర్. హర్ష అన్నారు. ఎంఎన్ఆర్ఇజిఎస్ నిధులు 12 లక్షల రూపాయలతో నడిగూడెంలో నిర్మిస్తున్న నూతన అంగన్వాడీ భవన నిర్మాణ పనులను బుధవారం పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## పొదుపుపై అవగాహన

*నడిగూడెం, మార్చి 5, ప్రభాతవార్త:*

నడిగూడెం మండల కేంద్రంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు పొదుపుపై ఆర్థిక అక్షరాస్యత కేంద్రం నడిగూడెం, మునగాల, మోతె మండలాల కౌన్సిలర్ లు కోటేశ్వరరావు, లక్ష్మీనారాయణలు బుధవారం ఉపాధి కూలీలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కుటుంబంలో వృధా ఖర్చులు తగ్గించుకొని రోజుకు కొంతమేర పొదుపు చేసుకునే విధంగా అలవాటు చేసుకోవాలని, ఆరోగ్యపరమైన విషయాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎస్బిఐ ఇన్సూరెన్స్ పాలసీ ప్రీమియంపై తగు సూచనలు చేశారు. ఇన్సూరెన్స్ పాలసీ ప్రీమియంతో కలిగే ప్రయోజనాలను వివరించారు. పొదుపు పాటిస్తేనే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు.

## గృహాల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం

*నడిగూడెం, మార్చి 5, ప్రభాత వార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను మొడల్గా మండల కేంద్రాల్లో 5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణాలు చేసేందుకు శ్రీకారం చుట్టింది.ఇందులో భాగంగా నడిగూడెం మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో ఇందిర మ్మ మోడల్ ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించి బుధవారం రోజు స్లాబు పనులను ప్రారంభించారు.ఈ పనులను నియోజకవర్గ హౌసింగ్ బోర్డ్ ఏఈ జెఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో పరిశీలించి స్లాబ్ కాంక్రీట్ పనులను పూర్తి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని మొదటగా నడిగూడెం మండల కేంద్రంలో స్లాబు పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. మండల పరిధిలోని కాగిత రామచంద్రపురం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు విలేజిగా తీసుకొని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.ఆ గ్రామంలో ఇప్పటివరకు 40 మంది లబ్ధిదారుల ఖాళీ స్థలాల్లో మార్కింగ్ చేసి హౌసింగ్ యాప్ లో నమోదు చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంజీవయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూతుకూరి వెంకటరెడ్డి, ఇందిరమ్మ మోడల్ బిల్డింగ్ నిర్మాణ మేస్త్రి ఎండిఅఫ్జల్,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఆర్థిక సహాయం అందజేత

*కోదాడ, మార్చ్ 5, ప్రభాతవార్త:*



ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదుకునేందుకు కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో సహకారం అందించి అండగా ఉంటున్నామని సేవా సమితి సభ్యులు తెలిపారు. బుధవారం బైపాస్ రోడ్ లో నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపం వద్ద నిరుపేద కుటుంబాలకు, సమాజంలో వెనుకబడిన వర్గాలకు, ప్రతిభ కలిగి చదువు దూరమైన విద్యార్థులకు 1,10,000 ఆర్థిక సహాయాన్ని బాధితులకు అందజేసి మాట్లాడారు. కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో కులాలకు,మతాలకు అతీతంగా సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజలను ఆదుకునేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నామని తెలిపారు. గతంలో కూడా ఎంతోమందికి తమ సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థికంగా సహకారం అందించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెదనాటి వెంకటేశ్వరరావు, సురేష్, డాక్టర్ జాస్తి సుబ్బారావు, ముత్తవరపు పాండురంగారావు, రావెళ్ల సీతారామయ్య, ఫారమోంటు అధినేత వెనిగళ్ళ సురేష్, గంట సత్యనారాయణ కాకర్ల వెంకటేశ్వరరావు, బొల్లు రాంబాబు, భ్రమరాంబ,అల్తాఫ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## రఘు మృతి తీరనిలోటు.

*కోదాడ, మార్చి 5, ప్రభాతవార్త:*

రఘు మృతి కోదాడ నియోజకవర్గ మీడియాకు తీరని లోటు అని, సొంత తమ్ముడిని కోల్పోయానని సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ అన్నారు. బుధవారం రఘు దశదినకర్మలో పాల్గొని రఘు చిత్రపటానికి ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా సభ్యులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం రఘు కుటుంబ సభ్యులను ఓదార్చరు . రఘు కుటుంబానికి జర్నలిస్టులు అందరం అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అన్నా అంటూ ఆప్యాయంగా పలకరించే మనిషి కనిపించకపోవడం నిజంగా మనస్సును కలిచి వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట టి యు డబ్ల్యూ జే హెచ్,143 యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి హరికిషన్, నియోజకవర్గ ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా సభ్యులు ఉన్నారు.






## ఇంటర్ పరీక్షల్లో 10 మంది గైర్హాజర్

*త్రిపురారం ప్రభాతవార్త.*



ఇంటర్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రథమ సంవత్సరం సెకం డ్ లాంగ్వేజ్ నిర్వహించారు. మండలంలోని కంప సాగర్ ఆదర్శ కళాశాల పరీక్షా కేంద్రంలో నిర్వహించిన పరీక్షల్లో 310 మంది విద్యార్థులకు గాను 300 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు పరీక్షల చీఫ్ సూపర్నెంటెడ్ మలికంటి వెంకటేశ్వర్లు తెలిపారు.

## రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

*త్రిపురారం.ప్రభాతవార్త:*



వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారంలో శాస్త్రవేత్తలు,అధికారులు కృషి చేయాలని విస్తరణ సంచాలకులు డాక్టర్ మధుబాబు అన్నారు. బుధవారం స్థానిక కంప సాగర్ కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన 2025 వార్షిక శాస్త్రీయ సలహా సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ఏరువాక జిల్లా స్థాయి సమావేశం సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఏడాది ఆయా సంస్థలు సాధించిన పరిశోధనలు తదితర అంశములను చర్చించారు. వచ్చేఏ డాది కెవికె, ఏరువాక సమన్వయ పర్యవేక్షంలో చేపట్టవలసిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పాలెం వ్యవసాయ పరిశోధన స్థానం ఏ డి ఆర్ సి బి సుధాకర్, కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాసరావు, శాస్త్రీయ సలహా మండలి సభ్యులు సోమయ్య, ఆంజనేయులు, బాలకృష్ణ, భవాని రెడ్డి, జ్యోతి, కవిత, డాక్టర్ చంద్రశేఖర్, రాములమ్మ, ఏరువాకసమన్వయకర్త అనిల్ కుమార్, మధుశేఖర్ ఆయా జిల్లాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

*కూసుమంచి మార్చి 5 ( ప్రభాతవార్త )*

: కారుని అతివేగంగా నడిపి తన తమ్ముడి మరణానికి కారణమైన వ్యక్తిపై కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని గట్టుసింగారం గ్రామానికి చెందిన తోడేటి కృష్ణ కూసుమంచి మండల పోలీస్ స్టేషన్లో బుధవారం ఫిర్యాదు చేశాడు. ఎస్సై నాగరాజు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... ఫిబ్రవరి 27న గట్టుసింగారం గ్రామం నుంచి కోక్య తండా లో జరుగు ఫంక్షన్కు హాజరయ్యేందుకు తోడేటి నరేష్ (28), రెడ్డి బోయిన సాయి కారులో బయలుదేరారు. రాత్రి 11:30 గంటల సమయంలో సాయి కారును అతివేగంగా నడుపుతూ హైవే డివైడర్ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తోడేటి నరేష్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదం జరిగిన వెంటనే నరేష్ను ఖమ్మంలోని కిమ్స్ హాస్పిటల్ లో చేర్పించారు

# నేరేడుచర్ల ఇంటర్ పరీక్ష కేంద్రంలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న తహసిల్దార్

### సైదులు ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

### 13 మంది విద్యార్థులు గైరాజర్

*నేరేడుచర్ల మార్చి 5 ప్రభాతవార్త*

ఇంటర్మీడియట్ పరీక్షల్లో భాగంగా బుధవారం నేరేడుచర్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రశాంతంగా పరీక్షలు ప్రారంభమైనాయి, ఈ పరీక్షా కేంద్రంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, స్పందన జూనియర్ కళాశాల, గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి మోడల్ స్కూల్, గరిడేపల్లి లోని కస్తురిబా పాఠశాల, పాలకీడు మండలంలోని గుడుగుంట్ల పాలెం బాలికల గురుకుల పాఠశాలలకు చెందిన 353 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా 13 మంది విద్యార్థులు గైరాజర్ కావడంతో340 విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు, 11 తరగతి గదులలో చీఫ్ సూపర్డెంట్ వెంకటరమణ, డివో శ్రీనివాసరెడ్డిల తో పాటు 13 మంది



ఇన్విజిలేటర్లు విధులు నిర్వహించారు, మొదట పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులను తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు,తహసిల్దార్ సురగి సైదులు పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి ఏర్పాట్లను పర్యవేక్షించారు, స్థానిక పోలీసులు పరీక్షా కేంద్రం పరిసరాలలో 144 వ సెక్షన్ అమలు చేస్తూ బందోబస్తు నిర్వహించారు,

# మహిళల శ్రమదోపిడి లైంగిక దాడులను అరికట్టాలి

### ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి శిరోమణి

*నేరేడుచర్ల మార్చి 5 ప్రభాతవార్త*

మహిళల శ్రమ దోపిడి లైంగిక దాడులనుఅరికట్టాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి చల్లగుండ్ల శిరోమణి డిమాండ్ చేశారు, నేరేడుచర్లలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం ఈనెల 1 నుండి 8 వరకు అన్ని గ్రామాల్లో మండలాల్లో 8వ తారీఖున జరగబోయే జిల్లా సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు, పని ప్రదేశాలలో మహిళల లైంగిక దోపిడి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా సగం వేతనమిస్తూ శ్రమ దోపిడి గురించి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు సూరం రేణుక, జిల్లా సభ్యురాలు అయితే పద్మ, హుజూర్ నగర్ డివిజన్ కమిటీ పిఒడబ్ల్యు అధ్యక్షురాలు చందనబోయిన లక్ష్మి, ఉపాధ్యక్షురాలు సయ్యద్ రేష్మ, ప్రధాన కార్యదర్శి వేమునూరు పావని, కోశాధికారి శ్యామల, సిపిఐ




ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ నాయకురాలు సందేసత్యమ్మ, మండల పిఒడబ్ల్యు అధ్యక్షురాలు పడిశాలమరియమ్మ, టౌన్ అధ్యక్షురాలు మల్లేశ్వరి, మాలాంబి, ఫాతిమా నరసమ్మ లక్ష్మమ్మ నాగేంద్ర ,బుచ్చమ్మ, జానమ్మ సావిత్రమ్మ అలివేలు నాగమణి తదితరులు పాల్గొన్నారు

# నిరుపేద మహిళ కళావతి చికిత్సకు చేయూతనివ్వండి

*నేరేడుచర్ల మార్చి5 ప్రభాతవార్త*

కాలుకు గాయమై నడవలేని చికిత్స చేయించుకోలేని స్థితిలో ఉన్న ఒంటరి నిరుపేద మహిళ గుడిపాటి కళావతి కి చేయూతనివ్వాలని కోరుతున్నారు కళావతి దిఒక పెద్ద కుటుంబం, ఆమెకు ఇద్దరు అన్నలు, ఒక అక్కాచెల్లె. పెళ్ళి తర్వాత సంతోషమైన జీవితం అయితే వరుసగా ముగ్గురు ఆడపిల్లలు పుట్టడంతో తన జీవితంలో విషాదం మొదలైంది ముగ్గురు ఆడపిల్లలే పుట్టారంటూ తన భర్త ఆమెను వదిలేశాడు, ఆమె అన్నదమ్ములకు అక్కాచెల్లెల్ల అందరికీ పెళ్ళిలు అవ్వడంతో ఎవరి జీవితం వారిది కావడంతో పుట్టింటి మీద ఆధారపడలేక పది సంవత్సరాలు అనాథలకు పాఠాలు చెబుతూ హాస్టల్లో జీవితం గడిపింది అయితే అక్కడ ఎదురుదెబ్బే. కాలక్రమేణా తెలుగు మీడియం పాఠశాలలు మూసివేయడంతో మళ్లీ ఒంటరిగా మిగిలింది, చివరకు తన అమ్మమ్మ గారి ఊరైన నేరేడుచర్ల పట్టణానికి చేరుకుందికిరాయి ఇళ్ళలో కనీస వసతులు లేక నానా తిప్పలు పడి బ్రతకలేక చావలేక 15 సంవత్సరాలు గా జీవిస్తుంది కేవలం ప్రభుత్వం అందజేసే 2000 పింఛన్ డబ్బులతోనే ఇంటి కిరాయి , కరెంట్ బిల్లు, హాస్పిటల్ ఖర్చులు, వంట సామాగ్రి, బట్టలు, ఇంకా ఇతరత్రా అవసరాలతో కష్టంగా జీవనం సాగిస్తున్నది, ఈ కష్టకాలంలోనే ఆమె కింద పడి కాలు విరగడంతో కదలలేక వండుకోలేక పస్తులు గడపలేక జీవిస్తున్నది. కాలుకు పసరు కట్టు కట్టించడంతో రెండుసార్లు కూడా విఫలం కావడంతో కాలు నొప్పి తట్టుకోలేక తెల్లవార్లు ఏడ్చు కుంటూ రోజులు దాటేస్తున్నది. ఏదైనా ప్రభుత్వ



ఆసుపత్రిలో చేరడానికి తనతో ఒక సహాయకులు ఖచ్చితంగా కావాల నడంతో అనాథ అయిన తనకు ఎవరూ లేరని 10 రోజులుగా ఇంట్లో ఏడుస్తుండటంతో విషయం తెలుసుకున్న దేవిరెడ్డి నాగిరెడ్డి , కొణతం నాగిరెడ్డి లు రెండు రోజులు శ్రమించి చేయూతనిచ్చి ఆమె వెంట హాస్పటల్లో ఉండటానికి ఒక మహిళను వెతికి నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్ళి డాక్టర్ సూర్యాపేట ప్రాంతీయ ఆసుపత్రికిరిఫర్ చేయడంతో పంపించారు , గుడిపాటి కళావతి మాట్లాడుతూ ఎవరైనా దాతలు దయతలచి ఆర్థిక సహాయం చేస్తే తన కాలు బాగు చేయించుకుంటానని, మీ పేరు మీద కనీసం రెండు పూటలు అయినా కడుపునిండా తింటానని ఏడుస్తూ వేడుకుంటున్నది,

# సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

*మఠంపల్లి. మార్చి 05 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని హోసన్న మందిరం నుండి వివిఐ స్కూల్ వరకు మంజూరైన సిసి రోడ్డు పనులకు బుధవారం శంకుస్థాప చేశారు మఠంపల్లి మాజీ సర్పంచ్ ఆదూరి స్రవంతి కిషోర్ రెడ్డి పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో మండల కేంద్రంలో అవసరం ఉన్న చోట సిసి రోడ్లను పూర్తిస్థాయిలో వేయడం జరుగుతుందని ఆయన అన్నారు హోసన్న మందిరం నుండి వివి హై స్కూల్ వరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 10 లక్షలు మంజూరు కావడంతో ఈరోజు పనులు ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొత్తపల్లి శౌరి ఎక్స్ ఎంపిటిసి నరసయ్య కర్నే వెంకటేశ్వర్లు కొత్తపల్లి కృపానందం మళ్ళి కంటే బుచ్చయ్య ఆనంద్ రెడ్డి వీరబాబు జయభారత్ రెడ్డి జానీ భాష ఎన్ వెంకటేశ్వర్లు దైద రాయల్ గాయం రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు



## హుజూర్ నగర్ వార్త

# గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం

*నేరేడుచర్ల మార్చి 5 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలంజానలదీన్న గ్రామంలో చిట్యాల మంగయ్య అనే వ్యక్తికి గత రెండు నెలల క్రితం ప్రమాదంలో గాయపడి మంచానికే పరిమితం ఐన మంగయ్యవిషయాన్ని గమనించిన స్థానిక సామజిక కార్యకర్త తక్కెళ్ళ నాగార్జున చొరవతో కే ఎన్ఇంటర్నెట్ డిజిటల్ సేవా బానోత్ వెంకటేశ్వర్లు వెంటనే మంగయ్య కి 5000 రూపాయలు నగదు 50 కిలోల బియ్యం నిత్యావసర సరుకులు బుధవారం అందజేశారు,కార్యక్రమం లో రాపోలు నవీన్ కుమార్ ,బచ్చలకూరి శ్రీనివాస్ గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు

# అత్యాచారాలు లేని సమాజాన్ని నిర్మించాలి

*నేరేడుచర్ల మార్చి 5 ప్రభాతవార్త*



అత్యాచారాలు లేని సమాజాన్ని నిర్మించాలని తెలంగాణ మహిళా సమైక్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏలక్ష్మి కోరారు, బుధవారం నేరేడుచర్ల లో తెలంగాణ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణ చేసి మాట్లాడుతూ మన దేశంలో ఒక మహిళ భారత ప్రధానిగా పనిచేసిన ఘన చరిత్ర అని గ్రామపంచాయతీ వార్డు మెంబర్ మొదలుకొని ప్రధానమంత్రి వరకు అనేకమంది మహిళలు ఈ దేశంలో రాజ్యాధికారంలోపాలనలో భాగం పంచుకున్నారని, కింది స్థాయి ఉద్యోగురించి ఐఏఎస్, ఐపీఎస్ అధికార స్థాయి వరకు అనేక మంది మహిళలు పని చేశారనిపని చేస్తున్నారని, కానీ దేశంలో మహిళలపై దౌర్జన్యాలు ఆగడాలు ఆగటం లేదని ఒంటరి మహిళలపై హత్యాచారాలునిరోధించలేకపోతున్నారన్నారు, అత్యాచారాలు లేని ఒక మహోన్నత భారతాన్ని నిర్మించుకునేందుకు ప్రజలు పాలకులు, మహిళా సంఘాలు ఐక్యంగా కృషి చేయాలని ఆమె కోరారు ఈకార్యక్రమంలో ఉడతల సత్యవతి, పఠాన్ ఆశ చిలుకూరి పద్మ, లక్ష్మమ్మ సరిత, పద్మ పాల్గొన్నారు

# జనసేన మహాసభను జయప్రదం చేయాలి

*హుజూర్ నగర్ టౌన్, మార్చి 5, ప్రభాతవార్త :*

ఈ నెల 14న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పిఠాపురం లో జరగనున్న జనసేనపార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం జయప్రదం చేయాలని ఉమ్మడి నల్గొండ జిల్లా జనసేన పార్టీ నాయకులు షేక్ హసన్ మియా, గాజనబోయిన సైదులు యాదవ్ లు అన్నారు. హైదరాబాదులోని జనసేన రాష్ట్ర పార్టీ కార్యా లయం లో మంగళవారం తెలంగాణ ఇన్చార్జి శంకర్, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో సభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం లో వారు పాల్గొన్నారు.ఈ కార్య క్రమం లో చందు, రాజశే ఖర్, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు...



# పాల రైతులకు వెంటనే బిల్లులను చెల్లించాలి

బీబీనగర్, మార్చి 5 ప్రభాతవార్త:

పాల రైతులకు మదర్ డైరీ నాలుగు బిల్లులు, విజయ డైరీ రెండు బిల్లులు బకాయి పడ్డ మొత్తం 85 కోట్ల రూపాయలను వెంటనే పాల రైతులకు చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి సంబంధిత యాజమాన్యాలను డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం పాల రైతులతో కలిసి ఈనెల 11న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం తర్వాత రైతులకు పాడి పరిశ్రమ పెద్ద వనరుగా ఉన్నదని అట్లాంటి ఉపాధినిస్తున్న పాడి పరిశ్రమను పాలక ప్రభుత్వాలు క్రమానుగుణంగా నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటు సంస్థలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడం వల్ల ప్రభుత్వ సంస్థలైన విజయ డైరీ, మదర్ డైరీలు నష్టాల్లోకి నెట్టి వేయబడుతున్నాయని అన్నారు. దేశీయ పాలను కాకుండా విదేశీ పాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దిగుమతి చేసుకోవడం వల్ల దేశీయ పాల రైతులు తీవ్రమైనటువంటి నష్టాలకు గురవుతున్నారని అన్నారు. విదేశాల నుండి దిగుమతి చేసుకునే పాల ఉత్పత్తులపై సుంకాలను పెంచి దిగుమతులను అరికట్టాలని అన్నారు. ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలకు సంబంధించినటువంటి మదర్ డైరీ సంస్థ అప్పుల్లో కూరుకుపోయిందని అందుకు సంస్థను గట్టెక్కించాలంటే సంస్థ యొక్క ఆస్తులను అమ్మాల్సి వస్తుందని మదర్ డైరీ చైర్మన్ ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండించారు. రోజుకు లక్ష 15 వేల లీటర్ల పాలను సేకరిస్తున్నటువంటి మదర్ డైరీ సంస్థ యాజమాన్యం వ్యాపారం చేయడంలో తీవ్రంగా విఫలం కావడంవల్లనే సంస్థ నష్టాలకి కారణం అన్నారు. నష్టాల్లో ఉన్న సంస్థని రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్స్ రూపంలో సహకరించాలని కోరారు. సంస్థకు సంబంధించినటువంటి అధికార యంత్రాంగం, సిబ్బంది సంస్థ లాభాల్లోకి వచ్చేందుకు కావలసినటువంటి చర్యలు చేపట్టాలని అన్నారు. విజయ డైరీ ప్రభుత్వ సంస్థ అయినప్పటికీ 15 రోజులకు ఒకసారి ఇవ్వాల్సి నటువంటి పాల బిల్లులను ఇవ్వకపోవడం వల్ల రైతులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రోజుకు మూడు లక్షల 50 వేల లీటర్ల పాలు సేకరించే ఇట్టి సంస్థ, సేకరించిన పాలను విక్రయించే వ్యాపారాన్ని పకడ్బందీగా చేసి సంస్థను మరింత లాభాల్లోకి తీసుకురావాలని అన్నారు. పాల ఉత్పత్తికయ్యే ఖర్చులను, పెరుగుతున్న ఇతర ముడి సరుకుల ధరలను దృష్టిలో పెట్టుకొని పాల రేట్లు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడ్ శ్రీనివాస్, పాల రైతులు బింగి అచ్చాలు, పిట్టల కుమార్, సల్ల రాజు, ఉప్పలంచి సురేష్, పల్లేటి జగన్, సందెల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి



## గ్రామపంచాయతీ కార్మికులకు ఐడెంటి కార్డులు పంపిణీ

వలిగొండ మార్చి 5 ప్రభాతవార్త :

మండలంలోని వివిధ గ్రామాలలో గ్రామపంచాయతీలలో కార్మికులుగా పనిచేయుచున్నవారికి సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఐడెంటి కార్డులను ఎంపీడీవో జితేందర్ రెడ్డి కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారిన గ్రామపంచాయతీ కార్మికుల బతుకుల్లో మార్పు రాలేదని, వారి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. సిఐటియు పోరాట ఫలితంగా కార్మికుల యొక్క పెండింగ్ వేతనాలు విడుదలై, ఐడెంటి కార్డులను సాధించుకోవడం జరిగిందని అన్నారు. కార్మికుల వేతనాల చెల్లింపు కోసం ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేసి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రతి నెల ఒకటవ తేదీన బ్యాంకు ఖాతాలో జమ చేయాలని, ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్చి 7న జరిగే ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నాను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు ఎడవెల్లి ఎల్లమల్లయ్య, కొండే నరసింహ, గంగారపు సురేందర్, ఉక్కుర్తి రాములు, బోడ వెంకటేశం, లింగస్వామి, సూరారం మధు, చెరుకు అంజయ్య, పోలె పాక లలిత, పావురాల శ్రీను, కలుకూరి స్వామి, నీలం రాజు, పోలెపాక రాములు, రాములు, సాయిలు, ఎల్లంకి స్వామి, ఉక్కుర్తి పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి మహాసభలను విజయవంతం చేయాలి

ఆత్మకూరు (ఎం) మార్చ్ 5 ప్రభాతవార్త:



ఈనెల 9వ తేదీన నాంపల్లి లో జరిగే పద్మశాలి మహా సభలను విజయవంతం చేయాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్క వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పద్మశాలి సంఘం కార్యాలయంలో పద్మశాలి మహా సభల ప్రచార వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ చేనేత సమస్యల మీద ప్రభుత్వం నుండి అందవలసిన పథకాల గురించి వివరించారు. మండలంలోని ప్రతి పద్మశాలి ఇంటి నుండి ప్రతి ఒక్కరూ మహాసభలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎలగందుల మహేష్ , జిల్లా నాయకులు సుల్తాన్ పురుషోత్తం, రచ్చ గోవర్ధన్, పట్టణ అధ్యక్షులు నోముల యాదగిరి , మండల ప్రధాన కార్యదర్శి గాడిపల్లి ఉదయ్ కుమార్ ,ఎలగందుల శ్రీనివాస్, రచ్చ భిక్షపతి ,పెంట శంకరయ్య, గర్దాస్ లింగయ్య, దేవదాసు,కృష్ణమూర్తి, దయానందం, రమేష్ ,బొజ్జ వెంకటేష్ ,శ్రీనివాస్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి

బీబీనగర్, మార్చి 5 ప్రభాతవార్త



:మండలంలోని మక్త అనంతరం గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ ఎన్నికలు నిర్వహించారు. నూతన గ్రామ శాఖ అధ్యక్షునిగా ధర్నాబోయిన మహిపాల్ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకెళ్తామని, రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు చేస్తామని తెలిపారు. ఉపాధ్యక్షులుగా గ్యార వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా శ్రీరామ్ జంగయ్య , కోశాధికారి బండమీది వెంకటేష్, ఆర్గనైజర్ గా ఎలిమినేటి బసవ రెడ్డి, కార్యవర్గ సభ్యులు పోలు మహేష్, మారగోని రాజు, మారగోని దశరథ, జీలిక రాములు, భీమనపల్లి రాములు, నాశ బోయిన యాదగిరి ఎన్నుకున్నారు. నూతన కమిటీని నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుర కంటి సత్తిరెడ్డి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ ధర్నాబోయిన శంకరయ్య, ధర్నాబోయిన కిలందర్, మాజీ వార్డు సభ్యులు బింగి ఐలయ్య ,ధర్నాబోయిన కిరణ్, బాతుక రవి,మారబోయిన వర్మ, బాల బోయిన మహేష్, కనకబోయిన బాలకృష్ణ, బూత్కూరి సాయిలు, కనకబోయిన వెంకటేష్, గ్యార రాము, కనక బోయిన నరసింహ, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఇంటర్ పరీక్ష సెంటర్ మోడల్ స్కూల్లో విద్యార్థుల అవస్థలు

వలిగొండ మార్చి 5 ప్రభాతవార్త:



ఇంటర్ పరీక్షలు ప్రారంభమైన మొదటి రోజే మోడల్ స్కూల్ సెంటర్లో మౌలిక వసతులు కల్పించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక విద్యార్థిని కాళ్లు ప్యాచరై పరీక్ష రాయడానికి రాగా వీల్ చైర్ లేకపోవడం వలన తల్లిదండ్రులే తన కూతుర్ని పరీక్షా అది వరకు తీసుకెళ్లిన సంఘటన చోటు చేసుకుంది. ప్రభుత్వం పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు కల్పించాలని ఆదేశాలు జారీ చేసిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నా రానడానికి ఇదొక నిదర్శనం. ఇకనైనా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, విద్యార్థులు కోరుతున్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు శుభవార్త

మోత్కూర్ మార్చి 5 ప్రభాతవార్త

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు క్రమబద్ధీకరణ 25 రాయితీతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసుకొనుటకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కే సతీష్ తెలిపారు బుధవారం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ గతం లో 2020 సంవత్సరంలో ఒక దరఖాస్తుదారుడు వెయ్యి రూపాయలు చెల్లించి ఎల్లారీస్ నమోదు చేసుకున్నాడని కానీ నేడు ప్రభుత్వం వారికి 20 శాతం సబ్సిడీ కల్పించి వారు ప్లాటును క్రమబద్ధీకరణ చేసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు ఇట్టి క్రమబద్ధీకరణకు ఈ నెల 31 వరకు చివరి తేదీ అని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీకాంత్ సిబ్బంది పాల్గొన్నారు



## చదువుకున్న పాఠశాల అభివృద్ధికి చేయూత

బీబీనగర్, మార్చి 5 ప్రభాతవార్త:

కన్న తల్లిదండ్రులు.. పురిటిగడ్డ.. తనకు విద్యాబుద్ధులు నేర్పిన బడులను మరువకుండా సేవలందించే వారికి సమాజంలో మంచి గుర్తింపు ఉంటుంది. తాను చదువుకున్న పాఠశాలకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. మండలంలోని కొండమడుగు ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి అల్లుదుర్గం మహేష్ జర్మనీకి చెందిన ఎం.ఎన్.సి వాయి టర్బో కంపెనీలో హెచ్ ఆర్ మేనేజర్ గా పని చేస్తున్నాడు. కంపెనీ సి ఎస్ ఆర్ ఫండ్స్, ఇంద్రజ కంపెనీ సెక్రటరీ జన్య ఫౌండేషన్ ద్వారా తాను చదువుకున్న కొండమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వంట షెడ్డు నిర్మాణానికి ప్రహరీ గోడ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు సహాయాన్ని అందించారు. దీనిలో భాగంగా బుధవారం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కడెం లతా రాజేష్ బాబు,



ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుమ్మడి ఉమాదేవి, ఏపిపిసి చైర్మన్ ఎరుకలి నవ్య, మాజీ జెడ్పీటిసి భాష బోయిన పెంటయ్య, మాజీ సింగల్ విండో చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి కేతావత్ అలివేలు, దేవస్థానం కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజు, కనకబోయిన రాజ మల్లేష్, పంజాల శ్రీనివాస్ గౌడ్, చంద్ర గాని కొండల గౌడ్, దేశం శ్రీనివాస్ గౌడ్, కడెం పాండురంగం, భాస్కర్, అల్ల దుర్గం శ్రీనాథ్, బాలరాజు, గణేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నర్సరీలపై ప్రత్యేక శ్రద్ద పెట్టాలి

.. నూతనకల్... మార్చి 05 ప్రభాత వార్త



మండల కేంద్రం లో బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందా లాల్ పవార్ పొలాలకి బాట కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న ఉపాధి హామీ పనులను పొలాల దొంక రోడ్డులో మోటార్ సైకిల్ పై రెండు కిలోమీటర్లు వెళ్లి పనులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రోజు పని కల్పిస్తున్నారా, డబ్బులు సమయానికి ఇస్తున్నారా, త్రాగనీరు, నీడ కొరకు టెంట్ ఏర్పాటు చేస్తున్నారా అని ఉపాధి హామీ కూలీలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులే ఉపాధ్యాయులు అయి స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకుంటుండంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా పాఠశాలను సందర్శించారు. మాట్లాడుతూ విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా ఒక్కరోజు వివిధ పాత్రదారులుగా వ్యవహరించటం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. పదవతరగతి విద్యార్థులు సమయపాలన పాటిస్తూ,శ్రద్ధతో చదివి వచ్చే వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులను కలెక్టర్ ప్రోత్సాహించారు.అనంతరం మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. అనంతరం నర్సరీ, పల్లె ప్రకృతి వనం పరిశీలించి వేసవిలో నర్సరీ నిర్వహణలో ప్రత్యేక శ్రద్ద పెట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులకి సూచించారు. మొక్కలకి నీడ కొరకు షెడ్ నెట్ లు ఏర్పాటు చేయాలని,మొక్కలు అన్ని బ్రతికేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ సునీత, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎ పి ఓ శ్రీరాములు,యం ఈ ఓ రాములు, ఉపాధ్యాయులు,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

### పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు పక్కడ్బందిగా ప్రారంభం అయినాయని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. బుధవారం సూర్యాపేట పట్టణం లోని తాళ్లగడ్డ టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ జూనియర్ కాలేజీ,ప్రభుత్వ జూనియర్ కాలేజీ, ప్రతిభ జూనియర్ కాలేజీ, నారాయణ జూనియర్ కాలేజీ పరీక్ష కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పరిశీలించారు. ఈ సందర్బంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు /సంస్కృతం పరీక్షకి 8779 మందికి గాను 8254 మంది హాజరు అయినారని 525 మంది హాజరు కాలేదని తెలిపారు.విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకి చేరుకోవాలని సూచించారు.విద్యార్థులకి నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. బుధవారం ఇమాంపేట



మోడల్ స్కూల్, మైనారిటీ రెసిడెన్సియల్ స్కూల్, సూర్యాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చివ్వేంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజనంను పరిశీలించారు.సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పరిశీలించారు. పనులు జరిగే చోట త్రాగునీరు,నీడ కొరకు టెంట్ ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త



# డ్రగ్స్ పై అవగాహన

తిరుమలగిరి మార్చి 5 ప్రభాతవార్త.



సూర్యాపేట జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు తిరుమలగిరి మండలంలోని గుండెపురి గ్రామపంచాయతీలో నిర్వహించిన కళాజాత ప్రదర్శన యువకులకు మత్తు డ్రగ్స్ పై అవగాహన నిర్వహించారు ఈ కార్యక్రమానికి తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ యువత గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు మత్తుకు బానిసలు కవద్దు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలకు చేరుకోవాలని అన్నారు.తల్లిదండ్రులకు భారం కావద్దు భరోసా కావాలి అంటూ మాట్లాడినారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత పాన్ మసాలా గుట్కా సారా నిషేధం పైన ప్రజలకు కళారూపాల ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి కళాబృందం సభ్యులు. ఈర్ల సైదులు. గద్దం ఉదయ్. వెన్నెల నాగరాజు. మాగి శంకర్. పాక ఉపేందర్. మేడిపల్లి వేణు. మద్దిరాల మంజుల. సిరిపంగి రాధ. నెమ్మది స్రవంతి. పోతరాజు శిరీష. గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

నాగారం మార్చి 5 ప్రభాతవార్త




విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బల్లూరి చంద్రబాబు అన్నారు. బుధవారం నాగారం మండల పరిధిలోని పసునూరు మోడల్ స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలని ఎంపిక చేసుకుని వాటిని సాధించడానికి నిరంతరం కృషి చేయాలన్నారు పోటీ ప్రపంచంలో విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే చదివిన చదువుకు సార్థకత ఉంటుందన్నారు. సమాజంలో మంచి హోదా గుర్తింపు రావాలంటే చదివే శరణ్యమని చదివే జీవితానికి మంచి విలువ అన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు తమ అనుభవాలను గుర్తు చేశారు . విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బాలరాజు సోమసుందర్ రవి లింగరాజు కృష్ణ నాగరాజు వీరన్న అశోక్ సాధన రాధా హసీనా సుమలత తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# ఉపకార వేతనాల చెక్కుల పంపిణీ

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



సువెన్ ఫార్మా సహకారంతో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఉపకార వేతనాలు అందించడం అభినందనీయమని సూర్యాపేట జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ ప్రశంసించారుబుధవారంసూర్యాపేటజిల్లాకేంద్రంలోనిఎస్పీకార్యాలయంలోవిద్యార్థినీ,విద్యార్థులకుస్కాలర్‌షిప్స్ చెక్కులను అందజేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఈ సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సువెన్ ఫార్మా, అక్షర ఫౌండేషన్ సేవలను వినియోగించుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో విద్యార్థులు అకాడమిక్ పరీక్షలతో పాటు పోటీ పరీక్షల్లోనూ రాణించాలని అడిషనల్ ఎస్పీ నాగేశ్వర్ రావు సూచించారు. ఈ సందర్భంగా సువెన్ ఫార్మా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు చేసిన సైన్స్ ప్రయోగాలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. విద్య, వైద్యం, వైజ్ఞానిక, సాంస్కృతిక, సామాజిక, కళారంగాల్లోవిశేష సేవలను అందిస్తున్నట్టు అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస శృతిరాంకుమార్ రెడ్డి తెలిపారు. సువెన్ ఫార్మా హెచ్ ఆర్ వెంకట రమణ, పీ ఆర్ వో సైదులు, జీవన్, అక్షర ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి రుద్రంగి కాళిదాసు, వెంకన్న, నజీర్ భాషా, అప్పారావు పాల్గొన్నారు.

# నీరా కేఫ్ ను గీత కార్పొరేషన్‌కుఇవ్వాలి

నాగారం మార్చి 5 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నీరా కేఫ్ ను గీత కార్పొరేషన్ కు ఇవ్వాలని



గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాటిచెట్ల పై నుండి పడి చనిపోయిన గీత కార్మికులకు 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని అన్నారు. గీత కార్మికులకు రాష్ట్రమంతటా సేఫ్టీ మొక్కలను అందజేయాలని కోరారు. వైన్ షాప్ టెండర్లు లో గౌడ కులస్తులకు 25 రిజర్వేషన్ కల్పించాలని అన్నారు.జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని అన్నారు. లేనిపక్షంలో తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మొగలగాని అనిల్ గౌడ్ మండల అధ్యక్షులు అనంతల సత్తయ్య గౌడ్ గోడిశాల యాదగిరి గౌడ్ మల్లేష్ సురేష్ నరసయ్య శేఖర్ నాగరాజు హుస్సేన్ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు

మేళ్లచెరువు మార్చి 5 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం లో బుధవారం సందర్భంగా శ్రీవిష్ణు సహస్రనామపారాయణములు, అభిషేకములు, సహస్రనామ అర్చనలు, హారతులు, పల్లకీ సేవలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నరగిరినాధుని రంగభట్టాచార్యులు,సుదర్శనం ప్రసాదాచార్యులు,వెంకటకృష్ణమాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ మురళీకృష్ణుడు అలంకారంలో దర్శనమిచ్చిన యాదాద్రి షుడు

## -బ్రహ్మోత్సవాలలో సాంస్కృతిక కార్యక్రమాలకు పెద్దపీట
## -భక్తులని మంత్రముగ్ధులను చేస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు

*యాదగిరిగుట్ట మార్చి 5 ప్రభాతవార్త:*



ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల ఈ నెల 1వ తేదీ నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ తరుణంలో బుధవారం ఉదయం శ్రీ స్వామి వారి ఆలయములో నిత్యారాధనల అనంతరము ఉదయం గం.900లకు స్వామి వారు శ్రీ మురళీకృష్ణుడు అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చాడు. ఆలయ అర్చకులు స్వామివారిని శ్రీ మురళీకృష్ణ అలంకారంలో అత్యంత సుందరంగా అలంకరించి ఆలయ ప్రధానార్చకులు ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేద పండితులు, అర్చక బృందము, పారాయణీకులు మేళ తాళాలు మంగళ వాయిద్యాలు వేద పారాయణ నడుమ వేద పారాయణికులు స్వామి వారి పారాయణాల పటిస్తుండగా స్వామివారి సేవను ఆలయ మాడవీధులలో ఊరేగింపు సేవ నిర్వహించి ఆలయ తూర్పు రాజగోపురం ముందు స్వామి వారిని వేంచేపు చేసి ఆలయ ప్రధాన అర్చకులు నల్లందిగల్ లక్ష్మినరసింహ ఆచార్యులు ఉప ప్రధానార్చకులు అర్చకులు స్వామివారి వైభవాన్ని శ్రీ మురళీకృష్ణుడు అలంకార విశేషాలు భక్తులకు వివరించారు. భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామివారిని సేవిస్తూ తరించారు. అదేవిధంగా సాయంకాలము గం. 700లకు శ్రీ స్వామి వారిని పొన్న వాహన శేవ లో అలంకరించి తిరు వీధులలో ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేదపండితులు, అర్చక బృందం, పారాయణీకులు అత్యంత వైభవముగా ఊరేగింపు సేవ నిర్వహించారు.

### -శ్రీ మురళీకృష్ణుడు అలంకార శేవ ప్రత్యేకత

భగవానుడు శ్రీకృష్ణ అవతారములో, మురళీకృష్ణునిగా తన దివ్యమైన వేణుగానముతో సమస్త ప్రాణికోటికి, చైతన్యాన్ని, జ్ఞానాన్ని, ముక్తిని అందించిన విలక్షణమైన తత్త్వముగా భాగవతంలో సూచించబడుచున్నది. మురళీకృష్ణుడు బృందావనములోని ఆబాలగోపాలమును, సమస్త ప్రకృతి మండలమును తన వేణుగానముతో పరవశింపచేసాడని, వేణువు నుండి వెలువడే నాదమే ప్రణవ నాదమని, ఆ నాద శ్రవణం పరమాత్మ అనుగ్రహమునకు ప్రథమ సోపానమని వల్లభాచార్యుల వారు స్తుతించారు. శ్రీ స్వామివారు మురళీకృష్ణ అలంకారములో తన రమణీయమైన, సౌందర్యాతిశయమును దర్శింపచేస్తూ సమస్త ప్రాణికోటిని తనవైపు




ఆకర్షించుకొనుచు భక్తులను స్వామి వారు అనుగ్రహించారు.

### -పొన్నవాహన శేవ ప్రత్యేకత

బ్రహ్మోత్సవములలో శ్రీ పాంచరాత్రా ఆగమన సాంప్రదాయములో పొన్న(కల్పవృక్ష) వాహన సేవకు ఎంతో ప్రత్యేకత ఉన్నది. భగవత్ విభూతి విశేషంగా వ్యక్తమయ్యే పక్షులు, వృక్షాలు, జంతువులు, పదార్థాలు అన్నీ ఆయనను వహించి సేవలు అందిస్తూ ఉంటాయి. కావున స్వామి వారిని పొన్నవాహనము పై ఊరేగిస్తారు. కోరిన కోరికలు తీర్చే మహిమ గలది కాబట్టే ఇది కల్పవృక్షము. తనను ఆశ్రయించిన భక్తుల పాలిటి కల్పతరువుగా భగవానుడు. శ్రీ స్వామి వారు ఇహపర ఆనందదాయకుడై భక్తులను సంరక్షిస్తూ పొన్న వాహనారూఢుడై భక్తులకు దర్శనమిచ్చారు.

### -ధార్మిక, సాహిత్య, సంగీతమహాసభలు

ఆలయ ఈవో భాస్కర రావు ఈ సంవత్సరం నిర్వహించబడుతున్న బ్రహ్మోత్సవములలో సాంస్కృతిక కార్యక్రమాలకు పెద్దపీట వేశారు. బ్రహ్మోత్సవాల మొదటి రోజు నుండి అనేక సాంస్కృతిక కార్యక్రమాలకు అవకాశం కల్పిస్తూ ప్రత్యేకమైన వేదిక ఏర్పాటు చేస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా కనీస వసతులు ఏర్పాటు చేశారు ఈ సంవత్సరం ప్రత్యేకమైన సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తులలో భక్తి భావం పెంపొందే విధంగా భాగంగా ప్రత్యేక చొరవ తీసుకున్నారు ఈ సందర్భంగా భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.శ్రీ విశ్వాంజనేయ భక్త సమాజం, కార్వాన్ వారిచే భజన నిర్వహించారు. శ్రీ యాదాద్రి లక్ష్మినరసింహ స్వామి మహిళా భజన మండలి, యాదగిరిగుట్ట, వారిచే భజన నిర్వహించారు. శివరామక్రిష్ణ భజన మండలి, వేల్పుపల్లి వారిచే భజన నిర్వహించారు. ఆలయ ఆస్థానం విద్వాంసులు చే మంగళవాద్యం నిర్వహించారు ఆస్థానం వారిచే వైదిక ప్రార్థన నిర్వహించారు. డా. మసన చెన్నప్ప , హైద్రాబాద్ వారిచే ఉపనిషత్ వైభవము గూర్చి ఉపన్యాసం నిర్వహించారు. శ్రీ చేబ్రోలు నారాయణదాసు , హోలియా వారిచే సుభద్రా పరిణయము అనే హరికథా కథా గానము నిర్వహించారు. స్వరరాగ ఆర్ట్స్ అకాడమి వారిచే భక్తి సంగీతం నిర్వహించారు. శ్రీ మెరుగు రాఘవేంద్రగారు వారిచే తబలవాద్యం నిర్వహించారు. సాయంకాల సాంస్కృతిక కార్యక్రమములలో భాగంగా గం.600ల నుండి రాత్రి గం.900ల వరకు ప్రముఖ జానపద సినీ నేపథ్య గాయని తేలు విజయ , వారిచే భక్తి సంగీత కార్యక్రమము నిర్వహించారు. ఈ సేవలో ఆలయ ప్రధాన అర్చకులు ఉప ప్రధాన అర్చకులు వేద పారాయణికుల పారాయణాలు వేదపఠనాల నడుమ స్వామి వారి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ ఆనువంశిక ధర్మకర్త బి.నరసింహ మూర్తి , ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ. భాస్కర రావు , డిప్యూటీ ఈవో దోర్బల భాస్కర్ శర్మ, ఏఈవోలు గజవెల్లి రఘు, రమేష్ బాబు.ఆలయ అధికారులు ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారిని దర్శించుకుని సేవించుకున్నారు.




## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

*చిట్యాల రూరల్, మార్చ్ 05, ప్రభాతవార్త :*

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి నర్సింహా గౌడ్ సతీమణి అంతటి పారిజాత జన్మదినాన్ని పురస్కరించుకుని ఆపార్టీ నాయకులు అంశల శ్రవణ్, గోలి నరేష్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నును మొదలైన వస్తువులు అందజేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్ణయించబడుతుందన్నారు. విద్యార్థులు తమ అమూల్యమైన సమయాన్ని సద్వినియోగం చేసుకుని వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈసందర్భంగా పలువురు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## రాములు నాయక్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త మార్చి 5*

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బంజారా నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలలో బంజారా బిడ్డలను మొత్తం ఏకతాటిపైకి తీసుకువచ్చి కాంగ్రెస్ పార్టీ విజయంలో కీలక పాత్ర రాములు నాయక్ పోషించారని, కాంగ్రెస్ పార్టీ విజయంలో రాముల నాయక్ కృషి వెలకట్టలేనిదని కొనియాడారు, ఇప్పటి కాంగ్రెస్ పార్టీ క్యాబినెట్లో ఒక బంజారా మంత్రి కూడా లేకపోవడం శోచనీయమని, రాబోయే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ గా సపావత్ రాములు నాయక్ కు కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం కల్పించాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీకి ఉందని, రాములు నాయక్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తరఫున కాంగ్రెస్ పార్టీ పెద్దలను కోరుతున్నామని తెలిపారు రామావత్ ఏడుకొండలు, సహాయ కార్యదర్శి జటావత్ నాగు నాయక్, మహిళా అధ్యక్షురాలు కోర్ర వర కుమారి, ప్రధాన కార్యదర్శి రామావత్ జమున, సోనాబాయి, రంగమ్మ, కమలమ్మ, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

## ఆపద మిత్ర వాలంటీర్ల శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించి నజాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ(() అధికారులు

*నల్గొండ ప్రభాతవార్త మార్చి 5*

జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ( ఎన్ డి ఎం ఏ) మరియు రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ( ఎస్ డి ఎం ఏ) ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయం నల్గొండలో ; ఆపదమిత్ర వాలంటీర్ల . రెండవ బ్యాచ్ శిక్షణ కార్యక్రమము తేదీ 24. 2 . 25 నుండి 7 . 3 .2025 వరకు నిర్వహించబడుచున్నది ఇట్టి శిక్షణ కార్యక్రమంలో 130 మంది మహిళ వాలంటీర్లు శిక్షణ పొందుతున్నారు అగ్ని ప్రమాదాలు . వరదలు భూకంపాలు తుఫాన్లు మొదలగు విపత్తుల సందర్భంలో శిక్షణ వాలంటీర్లు అనుసరించవలసిన టెక్నికల్ స్పందించవలసిన తీరు వినియోగించవలసిన వనరులు మొదలగు అంశముల క్లాస్ రూమ్ మరియు ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది నల్లగొండ డి ఆర్ డి ఏ లో నిర్వహించబడుతున్న ఇట్టి శిక్షణ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వ అండర్ సెక్రటరీ ఆర్కే మిశ్రా ఎన్ డి ఎం ఏ ప్రాజెక్టు స్పెషలిస్ట్ లికున్ పాత్ర ఆపదమిత్ర తెలంగాణ రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ . గౌతం కృష్ణ తేజ సందర్శించి శిక్షణ నిర్మించబడుచున్న విధానము శిక్షకులకు కల్పించబడిన ఆహార మరియు హాస్టల్ వసతి మొదలు అంశాలను అంశాలను పరిశీలించినారు ఇట్టి కార్యక్రమంలో ఈరోజు శిక్షణ ఇవ్వడానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ . డబ్ల్యూ జి ప్రసన్నకుమార్ డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రాంతీయ శిక్షణ సంస్థ మేనేజర్ నల్గొండ పి వెంకటేశ్వర్లు డి .ఆర్. డి. ఏ డిస్టిక్ ప్రాజెక్ట్ మేనేజర్ డి మోహన్ రెడ్డి నల్లగొండ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సత్యనారాయణ రెడ్డి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పి ప్రభాకర్ ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

*చౌటుప్పల్, మార్చి 5 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. ఇన్స్పెక్టర్ మన్మదకుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గత నెల 17న భూదాన్‌పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో వెల్గర్‌గా పనిచేస్తున్న బీహార్‌కు చెందిన ఎండి.అలంగీర్ మోటార్ సైకిల్‌పై గువ్వలేటి గ్రామం నుంచి దండుమల్కాపురం గ్రామంలోని జాతీయ రహదారిపై గల మైసమ్మ గుడి సమీపంలో గల టర్నింగ్ దాటుతుండగా బైక్ అదపు తప్పి కింద పడిపోయాడు. తీవ్ర గాయాలకు గురైన అతడిని ఘట్కేసార్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు.

## ఉత్సవ నిర్వాహకులకు ఘన సత్కారం

*చౌటుప్పల్, మార్చి 5 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో మహా శివ రాత్రి ఉత్సవాలనునిర్వహించిన ఉత్సమకమిటీ నిరా వ్యహకులైన ఉప్పల కృష ్ణగుప్తా-కుసుమ, ఉప్పల కేధార్‌నాథ్-దీపికల దం పతులను బుధవారం ఘనంగా సత్కరించారు. గత 51 సం.ంాలుగా ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ అధ్యక్షులు దేవరపల్లి గోవర్దన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, మాజీ కౌన్సిలర్లు దండ అరుణ హిమబిందు, తాడూరి శిరీష పరమేష్, కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఊడుగు మల్లేశం, అన్నెమోని గోవిందరాజు, నల్ల పర్వతాలు, దాడి సురేందర్‌రెడ్డి, జక్కర్తి శేఖర్, బొడ్డు రాజేందర్‌రెడ్డి, పస్తం గంగరాములు, పిల్లలమర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

*మోత్కూర్ మార్చి 5 ప్రభాతవార్త*

క్రీడలు ఆడటం వల్ల మానవునికి మానసిక ఉల్లాసానికి బోధపడతాయని మోత్కూర్ అడ్డగూడూరు యాదగిరిగుట్ట ఎస్సైలు డి నాగరాజు డి ఉదయ్ కుమార్ కె నాగరాజు అన్నారు మోత్కూర్ షటిల్ క్లబ్ ఆధ్వర్యంలో ఇండోర్ షటిల్ క్లబ్ సహితంగా నిర్వహించిన షటిల్ టోర్నమెంట్ విజేతలకు బుధవారం షీల్డ్ అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ మోత్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బుధవారం బహుమతుల పంపిణీ కార్యక్రమానికి పాల్గొన్న ముఖ్య అతిథిలు వారు మాట్లాడుతూ క్రీడలు అన్ని వయస్సుల స్థాయి వారికి ఎంతో అవసరమని,, ఉత్సాహానికి, ఆనందానికి దోహదపడుతాయని అన్నారు. క్రీడలనిర్వహణతో క్రీడాకారుల ప్రతిభ, స్ఫూర్తిని వెలికి తీయవచ్చు అన్నారు. వివిధ శాఖలలోని ఉద్యోగులు నిత్యం విధి నిర్వహణలో ఒత్తిడిగా ఉండే వారికి క్రీడల ఆడడం వల్ల ఎంతో ఉపశమనం లభిస్తుందని మనసుకు ప్రశాంతత ఏర్పడుతుందన్నారు. వివిధ రంగాలలోనివ్యాపారులు, యువత, సామాజిక వేత్తలు నిత్యం తెల్లవారుజామున ఆట స్థలానికి వచ్చి ఆటలాడుతూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అభినందనీయమన్నారుషటిల్ అవుట్డోర్ నిర్వహణలో ఏ విభాగంలో మద్ది సోమేశ్వరులు అన్నపుయాకు (ప్రథమ,) బయ్యాని నరసింహ సొల్లేటి సోమేశ్ (ద్వితీయ.) బి గ్రూప్ విభాగంలో కొత్తపెల్లి వెంకటేశ్వర్లు ఘనగాని నరసింహ( ప్రథమ) గంధ మల్ల సుమన్ మోత్కూర్ రమేష్( ద్వితీయ, ) అవుట్డోర్, ఇండోర్ సంయుక్త నిర్వహణలో ఏ విభాగంలో పురుగుల శ్రీను చేతరాష్ వెంకన్న (ప్రథమ) మొరిగాల శ్రీను బీసు భాస్కర్(ద్వితీయ) బి గ్రూప్ విభాగంలో బరిగల రామచంద్రు పల్లపు సాయి (ప్రథమ) కూరెళ్ళ రవి అన్నపు యాకు (ద్వితీయ) బహుమతులను గెలపొందగా రిటైర్డ్ టీచర్ మర్రి రామస్వామి జ్ఞాపకార్థం వారి కుమారుడు మర్రి. అనిల్ కుమార్ షీల్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు వెలిమినేటి. జహంగీర్, మద్ది సోమేశ్వర్,, బయ్యాని నరసింహ, లింగస్వామి, పోచం సోమయ్య, కాపర్తి సైమన్, జాషువా, ఆదిత్య, అశోక్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులు,సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

## ఎస్ ఎస్ టి ఎన్జీవో కౌన్సిలర్ పురుగుల మల్లేష్

*గుండాల, మార్చి 5 ప్రభాతవార్త :*



గుండాల మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ (ఎస్ ఎస్ టి) ఎన్జీవో ఆధ్వర్యంలో బ్యాంకులపై సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ ఎస్ టి కౌన్సిలర్ పురుగుల మల్లేష్ మాట్లాడుతూ బ్యాంకు ఖాతాలు కలిగి ఉన్న ప్రతి ఖాతాదారుడు పీఎం జె జె బి వై, పీఎం ఎస్ బి వై,సుకన్య సమృద్ధి యోజన,అటల్ పెన్షన్ యోజన మొదలైనవి బ్యాంకుల ద్వారా లబ్ధి పొందాలన్నారు.అలాగే ఆన్ లైన్ లో మెసేజ్ లు వస్తుంటాయని, అధిక వడ్డీకి ఆశపడితే సైబర్ నేరాల బారిన పడే అవకాశం ఉంటుందని,అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు ఎవరికీ తెలియపరచరాదని, ఓటీపీలు ఏ బ్యాంకు అధికారి కూడా ఫోన్లో అడగరని, ఎవరికీ చెప్పకూడదని, ఒకవేళ సైబర్ నేరాల బారిన పడితే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి వివరాలు తెలియ పరచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ టి కౌన్సిలర్ నోముల ప్రవీణ్, వివోఏ హైమావతి,మహిళా సంఘం అధ్యక్షురాలు ఆగమ్మ, కళాజాత సభ్యులు విజయ్,మహిళా సంఘం సభ్యురాలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

*భువనగిరి, మార్చి 5 ప్రభాతవార్త*

: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం ఆయన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆటల పోటీలను కలెక్టరేట్ ఆవరణలో జెండా



ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళా క్రీడోత్సవాలను ప్రారంభించి మహిళలు అన్ని రంగాలతో పాటు క్రీడలలో కూడా పాల్గొని మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృడత్వము, మనసు ఏకగ్రత కలిగి ఉండాలని అదేవిదంగా అన్నీ రంగాలలో ముందుండాలన్నారు. జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ వీరా రెడ్డి మాట్లాడుతూ క్రీడల వల్ల పని ఒత్తిడి తగ్గించుకోవచ్చని, అందరూ కూడా క్రీడలు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్ళాలని కోరారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ గంగాధర్ (లోకల్ బాడీ) మాట్లాడుతూ మహిళలు ఉద్యోగ బాధ్యతలతో పాటు మానసిక ఉల్లాసం ఉంటుందని మహిళాలు క్రీడలలో కూడా ముందుండాలని కోరారు. జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి కె. ధనంజనేయులు మాట్లాడుతూ మహిళలు క్రీడా స్ఫూర్తి తో మానసికంగా, శరీరకంగా ఎదిగి మన జీవితము లో ఎన్నో రకాల సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. జిల్లా కల్లెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో టెన్నికయిట్, షటిల్ ,చెస్, క్యారమ్స్, స్కిప్పింగ్, లెమన్ అండ్ స్పూన్, స్పీడ్ వాక్, రన్నింగ్, మ్యూజికల్ బాల్, గ్లాస్ పిరమిడ్ , సింగింగ్ మ్యూజికల్ చైర్ క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నా రు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సి.ఇ.ఓ. శోభారాణి, యదాద్రి లక్ష్మి నర్సింహా స్వామి దేవాదాయశాఖ ఈ.ఓ. భాస్కర్ రావు , స్టేట్ ట్రెజరీ ,జే ఏ సి చైర్మన్ ఉపేందర్ రెడ్డి , స్టేట్ గేజిటెడ్ అఫ్ఫిసర్స్ అసొసెషన్ ప్రెసిడెంట్ జగన్, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ దశరథ రెడ్డి , జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి కె .ధనంజనేయులు తదితరులు పాల్గొన్నారు ..

# గ్రంథాలయ పార్ట్ టైం స్లీపర్ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా శ్రీనివాస్

*: ఆత్మకూరు(ఎం) మార్చి 5 ప్రభాతవార్త:*

గ్రంధాలయ పార్ట్ టైం స్లీపర్ల సంఘం సమావేశం బుధవారం హైదరాబాద్ లో జరిగింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గ్రంథాలయంలో పార్ట్ టైం స్లీపర్ గా విధులు నిర్వహిస్తున్న ఎలగందుల శ్రీనివాసును గ్రంథాలయ పార్ట్ టైం స్లీపర్ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రంధాలయాలలోని పార్ట్ టైం రాష్ట్ర స్లీపర్లకు కనీస వేతనం అందజేసి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు.



# గ్రామాల్లో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి

## - ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ

*మేళ్లచెరువు మార్చి 5 ప్రభాతవార్త*

మండలంలోని ఎర్రగట్టుతండా గ్రామంలో బుధవారం నర్సరీని, ఉపాధి హామీ పనులను, హరితహారంలో వేసిన మొక కలను, మంచినీటి పథకాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ గ్రామాల్లో త్రాగు నీటి సమస్య లేకుండా చూడాలని, మంచినీటి పథకాల పట్ల, బోరింగ్ల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని,మంచి నీటి ట్యాంకులను వారం రోజుల కొకసారి శుభ్రపరచాలని, హరితహారం మొక్కలకు సక్రమంగా నీరు పోయాలని,



నర్సరీల్లో వందశాతం మొలకెత్తే విధంగాచూడాలని, పురవీధుల పరిశుభ్రత పట్ల, వీధిలైట్ల పట్ల శ్రద్ధ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పంచాయితీ కార్యదర్శి షేక్ మోసిన్తోపాటు గ్రామ పం చాయితీ సిబ్బంది,ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీగణపతిస్వామివారి సన్నిధిన అభిషేకములు, అర్చనలు

*మేళ్లచెరువు మార్చి 5 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఅరకల గణపతి దేవాలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయంలో, ప్రియా కాలనీలో వేంచేసియున్న శ్రీవిజయగణపతి ఆలయంలో బుధవారం సందర్భంగా లక్ష్మి గణపతి హోమములు, అభిషేకములు, అర్చనలు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు,పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ,భానుకిరణ్శర్మ,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్యతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# మద్దెమడుగు సైదులు ఎంపికపట్ల హర్షం

*గరిడేపల్లి మార్చి 5 సూర్యాపేట*

జిల్లా గౌరవ అధ్యక్షులుగా పొనుగోడు గ్రామానికి చెందిన డాక్టర్ మద్దెమడుగు సైదులు ఎంపిక కావడం పట్ల తెలంగాణ మాదిగ జేఏసీ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్ సైదులు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ నిరుపేద దళిత కుట ుంబంలో పుట్టి అనేక ఆర్థిక ఇబ్బ ందులను ఎదుర్కొని ఉన్నత చదువులు చదివి అధ్యాపక వృత్తిలో కొనసాగడం గర్వకారణం అన్నారు. ఆయన అనేక సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేశారని తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దళిత జాతి ఉద్ధరణకు పాటుపాడుతున్నారని తెలిపారు.



# రాష్ట్ర కమిటి సమావేశాలను విజయవంతం చేయాలి

*మిర్యాలగూడ, మార్చి 5 ప్రభాతవార్త*

ఈనెల 10, 11,12 తేదీల్లో వేములవాడ మంజునాథ్ ఫంక్షన్హాల్లో జరిగే దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటి సమావేశాలను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వలపట్ల వెంకన్న పిలుపునిచ్చారు. సమావేశాల కరపత్రాలను బుధవారం మిర్యాలగూడలో అవిష్కరణ చేసి మాట్లాడారు. దళితులపై కుల వివక్ష దాడులు అవమానాలు అత్యాచారాలుచోటు చేసుకోవడం దురదృష్టకరమన్నారు. సామాజిక అర్థిక రాజకీయ అధిపత్యాన్ని ప్రశ్నించి సమానత్వాన్ని సాధించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన సమావేశాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అందుగుల సైదులు, కొండేటి విజయ్, సుందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# మతోన్మాద బిజెపి విధానాలను ఎండగట్టడంలో విఫలం

## -కేంద్ర కమిటి సభ్యులు తమ్మినేని వీరభద్రం

మిర్యాలగూడ, మార్చి 5 ప్రభాతవార్త



బిజెపి మతోన్మాద విధానాలను ఎండగట్టడంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు విఫలమయ్యాయని సిపిఎం కేంద్ర కమిటి సభ్యులుతమ్మినేని వీరభద్రం అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలోపార్టీ రాష్ట్ర కార్య దర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్‌లతో కలిసి మాట్లాడుతూ మాయమాటలతో మతోన్మా దంతోప్రజలను ఎన్నికల్లో గెలిచేలా దీనికి నిదర్శనని ఎమ్మెల్సీ ఎన్ని కల ఫలితాలు అన్నారు. రాష్ట్ర బిజెపి పార్టీ ఎదుగుదలను నిలువ రించ డంలకాంగ్రెస్ పార్టీ విఫలమైందని, బిజెపికి కాంగ్రెస్ ప్రధాన శత్రవు అన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఒకటేనని బిఆర్ఎస్ చెప్పుకొని కాలంవెళ్లతీస్తుంది తప్ప బిజెపిని సైదాంతికంగా, రాజకీయపరంగా విమర్శించడం లేదన్నారు. ఆ పార్టీలు ఇదే నిర్లక్ష్య దోరణిని అవలంభిసేదాని వల్ల తెలంగాణ బిజెపి ప్రమాదం పొంచి ఉందన్నారు. భవిష్యత్‌లో బిజెపిపై రాజకీయ పోరాటం జరపాల్సిన అవశ్యకత ఉందని, అది ప్రజా ఉద్యమాలతో తమ పార్టీ అధ్వర్యంలోనే నిర్వహి స్తుం న్నారు. లౌకిక వాదాన్ని పక్కన పెట్టి ముస్లీం వ్యతిరేక పాలన సాగి స్తుందన్నారు.పాసిస్టు లక్షణాలు కలిగిన మోడీ ప్రభుత్వం అదే విధంగా ప్రజల మధ్య చిచ్చుపెట్టెలా ప్రయ . రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి పాలనలో ఇచ్చిన హామీ లను అమలుపరలేదన్నారు. కేవ లం బిసి కులగణ ఎస్సీ వర్గీకరణపైనే గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీంకోరుమార్గదర్శకాల మేరకు 50 శాతం రిజర్వేషన్లు పెంచడం సాధ్యం కాదన్న విషయం రాష్ట్ర ప్రభుత్వానికి తెలియదా అన్నారు. పార్లమెంట్‌లో బిసి కులగణలను ఆమోదం ఉండదని తెలిసినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతుందన్నారు. ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రమాద ఘటనకు ప్రభుత్వవైఫల్యమే కారణమన్నారు. సొరంగ మార్గం పనులప్పుడు కనీస జాగ్రత్తలు తీసుకోలేదని చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా ప్రభుత్వ పనితీరు ఉందన్నారు. బిఆర్ఎస్ పాలనలోని సొరంగ మార్గం పూర్తి చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ప్రధాన పార్టీలు పరస్పరరాజకీయలు విమర్శలు మానుకొని న్యాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో నల్లగొండ, ఖమ్మం పార్టీ జిల్లా కార్యదర్శులు తుమ్మల వీరారెడ్డి, నూనె నాగేశ్వర్‌రావు, రాష్ట్ర కమిటి సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, డబ్బీకార్ మల్లేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులువీరేపల్లి వెంకటేశ్వర్లు, సయ్యద్ హాషం, జిల్లా కమిటి సభ్యులు రవినాయక్, ఎండి సలీం, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, బావండ్ల పాండు, కోడిరెక్కమల్లయ్య, అరుణ, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పింఛన్ల జాడేది..?

### అర్హులైన వారికి ఏండ్లు గడిచినా అందని పెన్షన్..

### నాలుగేళ్లుగా తెరుచుకొని ఆన్లైన్ సర్వర్..

### ఎదురుచూపుల్లోనే సదరం సర్టిఫికెట్ గడువు ముగిసే

### నరకయాతనలో డయాలసిస్ రోగులు

మునుగోడు మార్చి 05 ప్రభాతవార్త





నల్లగొండ జిల్లాలో దాదాపుగా లక్ష మందికి పైగా చేయూత పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన విషయం విధితమే.. ఈ ఆరు గ్యారంటీలలో "చేయూత పథకం" ఒకటి. అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న నేటికీ చేయూత పింఛన్ పెంపు ఊసే లేకుండా పోయింది. చేయూత పెంపు దేవుడెరుగు... కానీ కొత్త పెన్షన్ల జాడే లేకుండా పోయింది. ఇంట్లో ఈగల మోత.. బయట పల్లకిలో మోత అన్నట్లుగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన సాగుతుంది. పెన్షన్ల విషయంలో ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదు. దీంతో పథకం పొందేందుకు అన్ని అర్హతలూ ఉన్న అనేక మంది పెన్షన్ల కోసం ఏళ్ల తరబడి నిరీక్షిస్తున్నారు. వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, బీడీ కార్మికులు, ఫైలేరియా, డయాలసిస్ వారికి ప్రతి నెలా రూ.2,016 చొప్పున పెన్షన్ అందజేస్తుండగా వికలాంగులకు ప్రతి నెలా రూ.4,016 పెన్షన్ అంద జేస్తున్నారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పెన్షన్లు పెంచుతామని ప్రకటించిన నేపథ్యంలో ప్రస్తుత పెన్షన్ తీసుకుంటున్న లబ్ధిదారులు చేయూత పెన్షన్ల పెంపుపై ఆశలు పెట్టుకున్నారు. ఈ హామీ ఇంకా ఎప్పుడు నెరవేరుస్తారని ప్రతిపక్షాలు కూడా గట్టిగానే ప్రశ్నిస్తున్నాయి. చనిపోయిన వారికి పెన్షన్లు వెంటనే తొలగిస్తున్న ప్రభుత్వాలు అర్హులైన వారికి పెన్షన్ మంజూరు చేసేందుకు ఏళ్ల తరబడి జాప్యం చేస్తున్నాయి. దీంతో అర్హులైన పేదలకు ఈ పథకం సకాలంలో అందుబాటులో రాకుండా ఇంతవరకు అతీగతీ లేకుండా పోయింది. గత ప్రభుత్వం కూడా కొత్తగా పెన్షన్లు ఇవ్వకపోవడంతో వేలాది మంది అర్హులు ఆసరా పెన్షన్ల కోసం ఎదురు చూస్తున్నారు. గత ప్రభుత్వం పెన్షన్‌దారుల నిర్ణీత వయసును కూడా 57 ఏళ్లకు తగ్గించింది. ఈ మేరకు దరఖాస్తులు కూడా స్వీకరించింది. అయితే ఇంతవరకు వీరికి పెన్షన్లు ఇవ్వలేదు. ఇప్పుడు ఇలా అర్హత ఉండి పెన్షన్ కోసం ఎదురుచూస్తున్న వారు లక్షల్లో ఉన్నారు. ఇది ఇలా ఉండగా వేలాదిమంది వికలాంగులు సదరం ధ్రువీకరణ పత్రాలు, నిబంధనల ప్రకారం అన్ని అర్హతలు ఉన్నప్పటికీ కొత్త పెన్షన్లు ఎదురు చూడక తప్పడం లేదు. గత నాలుగు సంవత్సరాల నుండి ఆన్లైన్ లో నమోదు చేయుటకు సర్వర్ నిలిపివేయడంతో వికలాంగుల సదరం సర్టిఫికెట్ గడువు ముగిసి పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజు మీసేవ మండల కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయి వెనుదిరికిన సందర్భాలను గుర్తు చేసుకొని ప్రభుత్వంపై మండి పడుతున్నారు. ఫైలేరియా ,డయ ాలసిస్ వచ్చి మంచానికే పరిమితమైన వారి కుటుంబ సభ్యుల బాధ వర్ణాతీతంగా కన బడుతు ంది. మునుగోడు మండలంలో ప్రస్తుతం వృద్ధాప్య 2120, వితంతువులు 1876, వికలాంగులు 1129, గీత కార్మికులు 564, చేనేత కార్మికులు 114, ఒంటరి మహిళలు 172 మంది వివిధ రకాల పెన్షన్ అందుకుంటున్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి అన్ని రకాల అర్హతలు కలిగి దాదాపుగా 2000 మందికి పైగా పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైనే ఆశలన్నీగత ప్రభుత్వంలో పెన్షన్ పొందిన ముసలి అవ్వలు, తాతలు, ఒంటరి మహిళలు, వికలాంగులు" కెసిఆర్ పెద్ద కొడుకు" అంటూ ప్రతినెల 2016 రూపాయలు పెన్షన్ ఇంటికి పంపుతున్నాడనే మక్కువతో ప్రతి ఎన్నికల్లో ప్రతిపక్షాలపై అధికారపక్షంగా కేసీఆర్ ప్రభుత్వాన్ని నిలబెట్టిన విషయం తెలిసిందే... మరి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత పింఛన్,కొత్త పెన్షన్ లబ్దిదారుల విషయంలో ఎందుకు తరహాలో ఆలోచన చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.కొ త్త పెన్షన్ అమలుపై రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలని కొత్త పెన్షన్ దారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైనే ఆశలు పెట్టుకున్నారని తెలుస్తుంది... స్థానిక సంస్థల ఎన్నికల లోపైన కొత్త పింఛన్ దారులకు లబ్ధి చేకూరాలని ప్రజలు ఆశిస్తున్నారు.

# చట్టాలపై విద్యార్థులకు అవగాహన

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :




రాచకొండ పోలీస్ కమీషనర్ ఆదేశానుసారం, రాచకొండ యస్.ఒ.టి. ఎల్.బి.నగర్ ఇంచార్జ్ అడిషనల్ డి.సి.పి. యం.డి. షాకీర్ హుసేన్ సూచనల మేరకు రాచకొండ ఏ.హెచ్.టి.యు. ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పోలీసుస్టేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాదగిరిగుట్ట లో 500 మంది విద్యార్థులకు చట్టాలపై అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శరత్ యామిని, రాచకొండ ఏ.హెచ .టి.యు. ఉమెన్ కానిస్టేబుల్ లలిత ,ఎస్పీవో కే.అరుణారెడ్డిలు మాట్లాడుతూ .. బాల కార్మికులు, నిర్బంధ కార్మికులు, బాలికలు మరియు మహిళల పై జరుగుతున్న లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, పిల్లలపై లైంగిక వేధింపులు, లైంగిక దాడులు , బలవంతపు వ్యభిచారం, వేరే దేశాలకు అమ్మేయడం, యాచన,యాంటీ ర్యాగింగ్, సైబర్ క్రైమ్స్ మరియు ప్రయాణంలో టి.సేఫ్ అప్లికేషన్, రోడ్డు భద్రత, డ్రగ్స్, ఈవ్ టీజింగ్ మరియు కొత్త చట్టాలు తీవిళీ, తీవిళీళీ, తీళీతి లపైన అవగాహన కల్పించారు. మహిళలకు కొత్తగా పొందుపర్చిన చట్టాల పై అవగాహన కల్పించారు. మహిళలు ఒంటరిగా ఆటోలలో, బస్సు లలో ప్రయాణిస్తున్నపుడు ఏదైనా అనుమానంగా అనిపిస్తే డయల్ 100 ను సంప్రదించాలని తెలపడం జరిగింది. మహిళలు పలు జాగ్రతలు పాటించి ధైర్యంగా ముందుకు సాగి ఎట్టి పరిస్థితి లోను ఎవరికీ కూడా భయపడకుండా ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఒకవేళ సైబర్ బెదిరింపులు, సైబర్ మోసాలకు గురి అయితే సైబర్ క్రైమ్స్ డయల్1930 ఉమెన్ హెల్ప్ లైన్1091, 181, చైల్డ్ హెల్ప్ లైన్1098/112, డయల్ 100 రోడ్ సేఫ్టీ మరియు ముందు జాగ్రత్త చర్యల గురించి వివరించారు.

# రాచకొండలో హుండీ లెక్కింపు

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 5 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండలం రాచకొండలోని శ్రీ స్వయంభు లింగేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం హుండీ లెక్కింపు నిర్వహించారు. హుండీ ఆదాయం రూ.లక్షా 49 వేలు పైచిలుకు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి చిట్టేడి దేవేందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ పరిశీలకురాలు వెంకటలక్ష్మీ, అర్చకులు శరత్‌చంద్ర, సిబ్బంది రాజు, మాజీ సర్పంచు భారతమ్మ, భాస్కర్, కాట్రోతు కుమార్, పిల్లి శంకర్, పాలకూర రాజు, ఈశ్వర్, నరసింహా తదితరులున్నారు.

# ప్రశాంతంగా ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభం

చౌటుప్పల్, మార్చి 5 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లో ఇంటర్ వార్షిక పరీక్షలు తొలి రోజు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు పరీక్షలు వ్రాసేందుకు వచ్చిన విద్యార్థులకు చేతి గడియారాలు, చరవాణీలు, ఎలక్ట్రానిక్ పరికరాలను అధికారులు లోనికి అనుమతించలేదు. పరీక్షా కేంద్రాల్లో సిసి కెమరాలను ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించారు. తొలి రోజు విద్యార్థుల తల్లిదండ్రులు సైతం పరీక్షా కేంద్రాల వద్దకు రావడంతో కొంత సందడి నెలకొంది. చౌటుప్పల్‌లో మొత్తం 5 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా తొలి రోజు జనరల్, ఒకేషనల్ విభాగంలో 1045 మంది విద్యార్థులకు గాను 990 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని, 55 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేకపోయారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.